నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
ప్రకాశం | బాపట్ల
శనివారం 11 జనవరి 2025 పేజీలు 8



## శ్రీగిరిలో ముక్కోటి ఏకాదశి

# ఆదివాసీల జీవితాల్లో విద్యుత్తు వెలుగులు



**విద్యుత్తు లేని 1750 ఆదివాసీల గృహాలను గుర్తించిన ప్రభుత్వం**

**956 మంది గిరిజన గృహాలకు విద్యుత్తు సరఫరా సౌకర్యం**

**టైగర్ రిజర్వ్ జోన్‌లోని 611 కుటుంబాలకు సోలార్ బ్యాటరీతో త్వరలో విద్యుత్తు సరఫరా**

**విద్యుత్తు మంత్రి గొట్టిపాటి రవికుమార్**

పెద్దదోర్నాల, మేజర్‌న్యూస్: రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ ఆదివాసీల జీవితాల్లో వెలుగులు నింపుతున్నారు. జిల్లాలోని యర్రగొండపాలెం నియోజకవర్గంలోని పలు ఆదివాసీ తండాల్లో విద్యుత్తు కాంతులను వెలిగిస్తున్నారు. యర్రగొండపాలెం నుంచి శ్రీశైలం వెళ్లే మార్గమధ్యలోని మల్లికార్జున పురం గిరిజనగూడెంలో స్వాతంత్ర్యం వచ్చి ఏళ్లు గడిచినా ఇప్పటికీ విద్యుత్తుకు నోచుకోలేదు. దీనిని గుర్తించిన మంత్రి గొట్టిపాటి రవికుమార్ విద్యుత్ ఉద్యోగులతో సర్వే నిర్వహించారు. మొత్తంగా 1750 ఆదివాసీల గృహాలు విద్యుత్ సరఫరాకు దూరంగా ఉన్నాయని అధికారులు తేల్చారు. ఈ విషయాన్ని ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకువెళ్లారు. ఎలా అయినా గిరిజన గ్రామాల్లో వెలుగులు నింపాలని పూర్తి స్థాయిలో సోలరైజేషన్‌కు అనుమతి ఇచ్చారు. దీంతో సుమారు రూ. 2.20 కోట్లతో ఆరు గ్రామాల్లో విద్యుత్ సరఫరాకు పనులు పూర్తి చేసి 956 గిరిజన గృహాలకు

మిగతా 3లో



**జిల్లాలో లక్ష మందికి పరిశ్రమలకు అవకాశమివ్వాలి**

**విజయవాడ-గూడూరు వరకు నాల్గోలైనుకు ఆమోదం**

**జిల్లా అభివృద్ధి సమన్వయ, పర్యవేక్షణ కమిటీ సమావేశంలో బాపట్ల ఎంపీ కృష్ణప్రసాద్**

# కలిసికట్టుగా పేదరికాన్ని నిర్మూలిద్దాం

బాపట్ల, మేజర్‌న్యూస్: పేదరికంపై పోరాటం చేయడం, పేద కుటుంబాలకు ఆర్థికాభివృద్ధి కల్పించడమే జిల్లా యంత్రాంగం ముఖ్య లక్ష్యమని బాపట్ల పార్లమెంట్ సభ్యులు, లోక్‌సభ ప్యానల్ స్పీకర్, హెూం వ్యవహారాల స్టాండింగ్ కమిటీ సభ్యులు తెన్నేటి కృష్ణప్రసాద్ తెలిపారు. స్థానిక కలెక్టరేట్‌లో దిశ (జిల్లా అభివృద్ధి సమన్వయ, పర్యవేక్షణ కమిటీ సమావేశం) చైర్మన్ పార్లమెంట్ సభ్యులు అధ్యక్షతన శుక్రవారం సమావేశం జరిగింది. 15 శాఖలలో కేంద్ర ప్రభుత్వం నిధుల ద్వారా అమలవుతున్న 44 పథకాలపై ఆయన సుదీర్ఘంగా చర్చించారు. స్వర్ణాంధ్రప్రదేశ్-2047 డాక్యుమెంటరీని ఎంపి కృష్ణప్రసాద్, కలెక్టర్ జె.వెంకటమురళి కలిసి విడుదల చేశారు. పేద కుటుంబాలు పేదరికం నుంచి బయటికి రావడం, సంతోషంగా జీవించే అవకాశాలు కల్పించడమే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ముఖ్య ఉద్దేశమని పునరుద్ఘాటించారు. ప్రధానంగా ప్రతి ఒక్కరికి నాణ్యమైన విద్య, నైపుణ్యాలకు మెరుగులు, ఉద్యోగ అవకాశాలు పొందేలా అభివృద్ధి అవకాశాలు కల్పించాలన్నారు. రానున్న ఐదేళ్లలో బాపట్ల జిల్లా నుంచి ఒక లక్ష మంది యువతీ, యువకులతో సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమలు నెలకొల్పేలా చర్యలు

మిగతా 3లో









8 లో...

# అట్టహాసంగా మంత్రి అనగాని జన్మదిన వేడుకలు

**పోటెత్తిన ప్రజానీకంతో పండుగ వాతావరణం**

**శుభాకాంక్షలు తెలిపిన మంత్రులు, ఎమ్మెల్యేలు**

# పాడి రైతులకు అండగా ప్రభుత్వం

**'పల్లెపండుగ'లో పనులను వేగవంతంగా పూర్తికి చర్యలు చేపట్టాలి**

**మినీ గోకులం షెడ్డును ప్రారంభించిన మంత్రి స్వామి, ఎమ్మెల్యే బీఎన్, కలెక్టర్ అన్సారియా**

మద్దిపాడు, మేజర్‌న్యూస్: పాడి రైతులకు రాష్ట్ర ప్రభుత్వం అన్ని విధాల అండగా ఉంటుందని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డోలా శ్రీబాలవీరాంజనేయస్వామి స్పష్టం చేశారు. మద్దిపాడు గ్రామంలో రైతు మద్దా శివరామకృష్ణ నిర్మించుకున్న మినీగోకులం షెడ్డును కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా, స్థానిక శాసనసభ్యులు బి.ఎన్. విజయ్‌కుమార్‌తో కలిసి శుక్రవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి బాల వీరాంజనేయ స్వామి మాట్లాడుతూ పల్లెపండుగ



కార్యక్రమం భాగంగా రాష్ట్ర వ్యాప్తంగా మహాత్మాగాంధీ జాతీయ ఉపాధి హామీ నిధులతో రోడ్లు, కాల్వలు, చెక్ డ్యాంలు, పశువుల షెడ్డుల నిర్మాణ పనులను చేపట్టామన్నారు. ఈ క్రమంలో జిల్లాకు 1131 షెడ్డులు మంజూరు అయ్యాయని చెప్పారు. వీటిలో 1040 షెడ్డులు ప్రారంభించామని, 474 షెడ్డులు పూర్తయ్యాయని తెలిపారు. మిగిలినవి త్వరగా పూర్తి చేస్తామని, అవసరమైన వారికి కొత్త షెడ్డులను కూడా మంజూరు చేస్తామని ప్రకటించారు. రెండు పశువులు ఉన్నవారికి రూ.1.15 లక్షలు నాలుగు పశువులు ఉన్న వారికి

మిగతా 3లో



వైకుంఠ ఏకాదశి సందర్భంగా చీమకుర్తి శ్రీహరిహర క్షేత్రంలో ఉత్తరద్వారం ద్వారా స్వామివారిని దర్శించుకున్న మాజీ మంత్రి శిద్దా రాఘవరావు, లక్ష్మి పద్మావతి దంపతులు.




# తెదేపా హయాంలోనే కొత్తపట్నం అభివృద్ధి

**సెంట్రల్ లైటింగ్‌తో బీచ్ వరకు డబుల్ రోడ్డు**

**ఇంటింటి సర్వేలో 5119 సమస్యలు గుర్తించాం**

**మండల పరిషత్ సర్వసభ్య సమావేశంలో దామచర్ల**

8 లో...

## మాదకద్రవ్యాల పట్ల విద్యార్థులకు అవగాహన అవసరం



రేపల్లె, మేజర్‌న్యూస్: మాదకద్రవ్యాల పట్ల విద్యార్థులు అవగాహన కలిగి ఉండాలని విజ్ఞాన్ ఒకేషనల్ కళాశాల కరస్పాండెంట్ బాషా అన్నారు.శుక్రవారం స్థానిక కళాశాలలోరేపల్లె మండల న్యాయ సేవా అధికార సంస్థ ఆధ్వర్యంలో మాదక ద్రవ్యాల అంశంపై ఏర్పాటు చేసిన వ్యాసరచన పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు.ఈ సందర్భంగా కరస్పాండెంట్ బాషా మాట్లాడుతూ విద్యార్థులు సమాజం పట్ల అవగాహన కలిగి మంచి చెడులను గుర్తించాలని గ్రామాలలో యువతను చైతన్య పరచడంలో విద్యార్థులకు కీలక పాత్ర పోషించాలని సూచించారు ఈ కార్యక్రమంలో రేపల్లె మండల పారా లీగల్ వాలంటీర్లు సిహెచ్ నాగమల్లేశ్వరరావు, ఆర్ శ్రీనివాసరావు, చంద్రశేఖర్ బాబు, డైరెక్టర్ రిజ్వానా బహుమతులు అందజేసి విద్యార్థిని విద్యార్థులకు సంక్రాంతి పండుగ శుభాకాంక్షలు తెలిపారు.

## బాపట్ల సబ్ జూనియర్ మెన్ హాకీ జట్టు ఎంపికకు పిలుపు



బాపట్ల, మేజర్‌న్యూస్: బాపట్ల జిల్లా సబ్ జూనియర్ మెన్ హాకీ జట్టు ఎంపికకు బాపట్ల హాకీ క్రీడా కార్యదర్శి బోయిన వీర చంద్ర ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు పిలుపునిచ్చారు. ఈ నెల 17 నుంచి 19 వరకు జరుగు 14వ హాకీ ఆంధ్రప్రదేశ్ సబ్ జూనియర్ మెన్ ఇంటర్ డిస్ట్రిక్ హాకీ ఛాంపియన్షిప్ బీ.టీ కాలేజ్ మదనపల్లి నందు జరుగుచున్నది. ఈ యొక్క చాంపియన్షిప్ కు హాకీ బాపట్ల జిల్లా జట్టు ఎంపిక ఈ నెల 12వ తేదీన జిల్లా పరిషత్ హై స్కూల్ చెరువు జమ్ములపాలెం నందు ఉదయం 2.00 గంటలకు జరుగును. ఈ సెలక్షన్స్ లో పాల్గొనే క్రీడాకారులు 01.01.2009 తరువాత జన్మించి ఉండవలెను. సెలక్షన్స్ కి వచ్చు క్రీడాకారులు తమ యొక్క ఒరిజినల్ ఆధార్ కార్డు మరియు డేట్ అఫ్ బర్త్ %డ% స్కూల్ స్టడీస్ సర్టిఫికెట్ తీసుకొని రావలెను.అలాగే బాపట్ల జిల్లా హాకీ స్కూల్ లీగ్ టోర్నమెంట్ నిర్వహించబడుతుంది (డే అండ్ నైట్) అని తెలియజేశారు. ఇతర సమాచారం కోసం బాపట్ల హాకీ కార్యదర్శి బోయిన వీరచంద్ర 9704669060 కు సంప్రదించమని కోరారు.

## ముక్కోటి పర్వదిన వేడుకలు



భట్టిప్రోలు, మేజర్‌న్యూస్: భట్టిప్రోలు మండలంలోని పలు గ్రామాలలో ఉన్న విష్ణు దేవాలయాలలో ముక్కోటి పర్వదినాన్ని పురస్కరించుకొని స్వామివార్లను ఉత్తర ద్వార దర్శనం కల్పించారు.శుక్రవారం తెల్లవారుజాము నుండి భక్తులు దేవాలయాలకు విచ్చేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. దేవాలయ నిర్వాహకులు స్వామివార్లను ఉత్తర ద్వారా వద్ద ప్రతిష్టించి భక్తులకు దర్శన భాగ్యాన్ని కల్పించారు.ఈ సందర్భంగా దేవాలయాలు మహిళలతో భక్తులతో కిక్కిరిసిపోయాయి.ఈ కార్యక్రమాలను వేణు గోపాల స్వామి దేవాలయంలో స్పెసిఫిక్ ఎండోమెంట్ వంశపారంపర్య ఫౌండర్ ట్రస్టీలు మానేపల్లి రఘునాథ బాబు, పార్వతి శంకర సాయి,మానేపల్లి శైలజ కుమారి, లక్ష్మీ ప్రణతి లక్ష్మీ హారిక ఉజ్వలలు,శ్రీవాసవి కన్యకా పరమేశ్వ రి దేవస్థానంలో కమిటీ అధ్యక్షుడు తూనుగు ంట్ల సాయి బాబా, షిరిడి సాయిబాబా ఆలయంలో అధ్యక్షులు తమ్మన రమేష్ బాబు తదితర కమిటీ సభ్యులు పర్యవేక్షించారు.

## నేడు మంత్రి గొట్టిపాటి పర్యటన వివరాలు

అద్దంకి, మేజర్‌న్యూస్: రాష్ట్ర విద్యుత్తు శాఖామంత్రి గొట్టిపాటి రవికుమార్ శనివారం అద్దంకి నియోజక వర్గం లో పర్యటించనున్నారు. ఉదయం అద్దంకి మండ లం లోని గోవాడ, కలవకూరు, మధ్యాహ్నం కొరిశపాడు, అనంతరం జే.పంగులూరు మండలం అలవలపాడు గ్రామాల్లో పర్యటించనున్నట్లు కార్యాలయ ప్రతినిధి తెలిపారు.

# పాలన చేరువ చేసేందుకే సచివాలయం ఏర్పాటు



భట్టిప్రోలు,మేజర్‌న్యూస్: ప్రజలకు ప్రభుత్వ పాలనను చేరువ చేసేందుకే మేజర్ పంచాయతీ అయిన భట్టిప్రోలు గ్రామంలో మరో సచివాలయాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని వేమూరు శాసనసభ్యులు నక్కా ఆనందబాబు తెలిపారు.శుక్రవారం మధ్యాహ్నం భట్టిప్రోలు పంచాయతీ పరిధిలో రథం సెంటర్లోని తూనుగుంట్ల వారి బజారులో భట్టిప్రోలు-2 సచివాలయాన్ని మాజీమంత్రి, శాసనసభ్యులు ఆనందబాబు రిబ్బను కత్తిరించి ప్రారంభోత్సవం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 5వేల జనాభా కలిగిన ప్రతి ప్రాంతానికి ఒక సచివాలయం ఏర్పాటు చేయాలనే సంకల్పంతో ప్రభుత్వం పని చేస్తున్నదన్నారు. సచివాలయానికి వచ్చిన వ్యక్తి అన్ని సమస్యల పరిష్కారానికి సిబ్బంది అందుబాటులో ఉంటారన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్యదర్శి తూనుగుంట్ల సాయిబాబా,మాజీ వైస్ ఎంపీపీ యడ్ల జయశీలరావు, వేమూరు నియోజకవర్గ రైతు నాయకులు డొక్కు శ్రీనివాసరావు, ఎంపీడీవో ఎస్ వెంకట రమణ,గ్రామ సర్పంచ్ ధారా రవి కిరణమై,పంచాయతీ కార్యదర్శి కోట శ్రీనివాసరావు,టిడిపి నాయకులు వక్కడాల ఆనంద్,గాత్రం భావనారాయణ, బలిజేపల్లి అర్జునరావు, యార్లగడ్డ పాండురంగారావు,పానుగుపాటి పున్నారావు, పలువురు సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ప్రపంచ హిందీ దినోత్సవ సభ



బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: హిందీ భాష భారత దేశ జాతీయ భాష అని సాహితీ భారతి అధ్యక్షులు రావూరి నరసింహ తెలియజేశారు. సాహితీ భారతి ఆధ్వర్యంలో బాపట్ల జమేదారు పేటలోని సాహితీ భారతి కార్యాలయంలో జరిగిన ప్రపంచ హిందీ దినోత్సవ సభకు సాహితీ భారతి అధ్యక్షులు రావూరి నరసింహ వర్మ అధ్యక్షత వహించారు. హిందీ భారతదేశ అధికార భాషగా కూడా ప్రకటించబడినదని నరసింహ వర్మ వెల్లడించారు. సాహితీ భారతి గౌరవ అధ్యక్షులు ఎమ్ జాకబ్ మాట్లాడుతూ భారత దేశంలో దాదాపు 60 శాతం మంది హిందీ భాష మాట్లాడే వాళ్ళు ఉన్నారని అన్నారు. హిందీ మాట్లాడలేని వారు కూడా హిందీ భాషను అర్థం చేసుకోగలిగే పరి జ్ఞానాన్ని కలిగి ఉన్నారని అన్నారు. ముఖ్య అతిథిగా విచ్చేసిన ప్రముఖ హిందీ పండితులు అబ్దుల్ ఖాదర్ జిలానీ మాట్లాడుతూ హిందీ భాష ప్రపంచంలో మూడవ స్థానంలో ఉందని అన్నారు. నేపాల్, భూటాన్, శ్రీలంక, పాకిస్తాన్, బంగ్లాదేశ్, మారిషస్, ఫిజి, టిబెట్ వంటి దేశాలలో కూడా హిందీ భాష ఉపయోగించ బడుతుంది అని అన్నారు. ఈ సభలో ఆదం షఫీ, కస్తూరి శ్రీనివాసరావు, బొడ్డుపల్లి శ్రీరామచంద్రమూర్తి, పువ్వాడ వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా ముక్కోటి ఏకాదశి



వేమూరు(భట్టిప్రోలు)మేజర్ న్యూస్: వేమూరు మండల పరిధిలోని గ్రామాలలో విష్ణు ఆలయాలలో శుక్రవారం ముక్కోటి ఏకాదశి పర్వదినాన్ని అత్యంత వైభవంగా నిర్వహించారు. జంపని చెన్నకేశవాలయంలో తెల్లవారుజా మున సుప్రభాత సేవ, అనంతరం ధనుర్మాస వ్రత పూజలో భాగంగా స్వామివారికి గోదాదేవి అమ్మవారికి విశేష పూజలు నిర్వహించి తిరుప్పావై గోష్టి నిర్వహించారు.అనంతరం శ్రీ భూసైత శ్రీ చెన్నకేశవ స్వామి వారి పల్లకి ఉత్సవం జరిపి ఉత్తర ద్వారం వద్ద గోపూజ జరిపి విశేషించి ద్వార పూజ నిర్వహించిన అనంతరం శ్రీ భూసహిత శ్రీ చెన్నకేశవ స్వామి వారు గరుత్మంతు వాహనంపై ప్రతిష్టుడై భక్తులకు ఉత్తర ద్వారం నుండి దర్శనం ఇచ్చారు. ఫలప్రదమైన దక్షిణావర్త శంఖం ద్వారా భక్తులకు గోక్షీరాన్ని తీర్థంగా వినియోగించారు. తిరుమల తిరుపతి దేవస్థానముల దాస సాహిత్య ప్రాజెక్ట్ భజన సమాజాల వారు విష్ణు సహస్రనామ స్తోత్ర పారాయణ గోవింద నామ స్మరణ చేశారు.కొనేరు శివాజీ, పన్నీరు వేణుగోపాల్,పెరుమాళ్ళ వెంకటసుబ్బ య్య,పెరుమాళ్ళ రామయ్య దంపతులు ఉత్సవ కార్యక్రమానికి ప్రధాన దాతలుగా వ్యవహరించారు.సుదూర ప్రాంతాల నుండి భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.వేమూరు,చావలి, చదలవాడ,పెరవలి,అబ్బన గూడవల్లి,గ్రామాల్లోని విష్ణు ఆలయాలలో వార్షిక ముక్కోటి ఏకాదశి ఉత్సవాన్ని నిర్వహించి గ్రామోత్సవాలు జరిపారు.

## రెండో శనివారం అంగన్వాడి కేంద్రాలు తప్పనిసరిగా పనిచేయాలి



జరుగుమల్లి, మేజర్‌న్యూస్: అంగన్వాడి కేంద్రాలు ప్రతినెల రెండవ శనివారం తప్పనిసరిగా కేంద్రాలు విధులు చేపట్టాలని ఐసిడిఎస్ టంగుటూరు ప్రాజెక్ట్ అధికారి కే.మల్లేశ్వరి పేర్కొన్నారు. శుక్రవారం జరుగుమల్లిలో ఉన్న అంగన్వాడి కేంద్రంలో కార్యకర్తలతో మాట్లాడుతూ ప్రతినెల రెండవ శనివారం కూడా కేంద్రాలకు సెలవు లేదని తప్పనిసరిగా కార్యకర్త ఆయాలు విధులను చేపట్టాలని ప్రాజెక్టు అధికారి కే.మల్లేశ్వరి పేర్కొన్నారు. అలాకాకుండా రెండవ శనివారం ఎవరైనా ఏ సెంట్రల్ అయినా కేంద్రాలు మూసి ఉన్నట్టు ఆయా కేంద్రాల ఆయాలు కార్యకర్తలపై చర్యలు కఠినంగా ఉంటాయని మరోసారి గుర్తు చేశారు. ఏ కార్య కర్త అయినా ఆయాలైనా సెలవు కావాల న్నాచో ముందుగా సూపర్వైజర్ అను మతి పొందిన తరువాత సెలవు చేరి తప్ప నిస రిగా పెట్టాలన్నారు. అంతే తప్ప ఇష్టం వచ్చినట్టుగా సెలవు చీటీ పెట్ట కుండా కేంద్రాలకు డుమ్మా కొడితే వారిపై చర్యలు తీసు కుంటా మన్నారు. ఈ మండలంలో ఈపాటికే గ్రామాల్లో ఉన్న అంగన్వాడి కేంద్రాలపై తనిఖీలు నిర్వహించడం జరిగిం దన్నారు. కేంద్రాల్లో కార్యకర్తలు, ఆయాలు యూని ఫామ్ తప్పనిసరిగా విధులు నిర్వహించే సమయాల్లో ధరిం చాల న్నారు. సిడిపిఓ వెంట సూపర్వైజర్లు పి.భారతి, ఎల్.విజయ ఉన్నారు.

# నాలుగు గ్రామాల్లో గోకులం షెడ్లు ప్రారంభం



అద్దంకి, మేజర్‌న్యూస్: పశుసంరక్షణే ధ్యేయంగా ప్రభుత్వం కృషి చేస్తుందని ఎంపీడీవో బి సింగయ్య అన్నారు. మండలంలోని తిమ్మాయపాలెం, గోపాలపురం, చిన్నకొత్తపల్లి, చెరువుకొమ్ముపాలెంలో నిర్మించిన గోకులం షెడ్లను ఆయన శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ మాట్లాడుతూ గేదెలు, ఆవులు, గొర్రెలు, మేకలు, కోళ్లకు రక్షణగా షెడ్లు నిర్మించేందుకు రైతులకు ప్రభుత్వం రాయితీపై రుణాలు మంజూరు చేసిందన్నారు. ఒక్కో షెడ్ నిర్మాణానికి రూ.2.30 లక్షలు ఖర్చు అవుతుండగా ఇందులో రైతువాటాగా పదిశాతం రూ.23వేలు చెల్లించాల్సి ఉంటుందన్నారు. మిగిలిన మొత్తాన్ని ప్రభుత్వం రాయితీగా అందిస్తుందన్నారు. ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగ పరచుకొని పశుసంపద పెంపొందించుకోవాలని సూచించారు. మరో మూడు గోకులం షెడ్లను శనివారం ప్రారంభించనున్నట్లు ఆయన వెల్లడించారు. కార్యక్రమంలో ఏపీవో గాయత్రి లక్ష్మి, సిబ్బంది ఉన్నారు.

## ఉత్తర ద్వార దర్శనం పొందిన భక్తులు



నగరం, మేజర్‌న్యూస్ : మండల కేంద్రమైన నగరం-గిరిపురంలో వేంచేసి యున్న శ్రీ లక్ష్మీ పద్మావతి సమేత వెంకటేశ్వరస్వామి దేవస్థానంలో ముక్కోటి ఏకాదశిని పురస్కరించుకుని శుక్రవారం స్వామి వారిని భక్తులు ఉత్తర ద్వార దర్శనం చేసికున్నారు. వేద పండితులు ముక్కోటి ఏకాదశిని పురస్కరించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ నిర్వాహకులు భక్తులకు అన్న వితరణ గావించారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ నిర్వాహకులు సురేష్ కుమార్, జగదీష్‌కుమార్, సీతాపతి, శివసాంబయ్య, హరిప్రసాద్, ప్రసాద్, రాము, నాగేశ్వరరావు, శ్రీనివాసరావు, వీరబాబు, సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

## దర్గాలో జడ్పీటీసీ మారం ప్రత్యేక పూజలు



తాళ్లూరు, మేజర్‌న్యూస్: మండలంలోని తూర్పు గంగవరం గ్రామంలో తాళ్లూరులో వెళ్లే రోడ్డులో ఉన్న శ్రీ నాగూర్ మీరా షరీఫ్ దర్గాలో తాళ్లూరు జడ్పీటీసీ మారం వెంకటరెడ్డి ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో బెల్లంకొండవారిపాలెం సర్పంచ్ పోశం సుమలత శ్రీకాంత్ రెడ్డి, షేక్ లతీఫ్, షేక్ కాశీం వలి, షేక్ కరిముల్లా తదితరులు పాల్గొన్నారు.

## ముక్కోటి ఏకాదశి వేడుకలు



తాళ్లూరు, మేజర్‌న్యూస్: మండలంలోని తూర్పు గంగవరం కోదండ రామాలయం అలాగే బొద్దికూరపాడు గ్రామంలోని శ్రీదేవి భూదేవి సమేత మాధవ స్వామి దేవాలయంలో వైకుంఠ ఏకాదశి (ముక్కోటి ఏకాదశి) వేడుకలు శుక్రవారం ఘనంగా జరిగాయి. తెల్లవారుజాము నుండి భక్తులు స్వామివారిని, అమ్మవార్లను ఉత్తర ద్వార దర్శనం చేసుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు. కార్యక్ర మం ఆలయ పూజారి సీత రామ దీక్షితులు, రమణయ్య, గ్రామ పెద్దలు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## కిరణ్‌కు శశిభూషణ్ నివాళి



జరుగుమల్లి, మేజర్ న్యూస్: మండల పరిధిలోని కె.బిట్ర గుంట గ్రామ టిడిపి యువ నాయకుడు ఎర్ర కిరణ్ మృతదేహానికి శుక్రవా రం మండల జనసేన పార్టీ అధ్యక్షుడు శశిభూ షణ్ పూల మాలవేసి నివాళులర్పించారు. ఎప్పుడు నవ్వుస్తూ పలకరిస్తూ ఆప్యాయత ఉన్న వ్యక్తి కిరణ్ గుండె పోటుతో మృతి చెందడం బాధాకర విషయమని మండల జనసేన పార్టీ అధ్యక్షుడు శశిభూషణ్ పేర్కొన్నారు.

# ప్రజల నీటి కష్టాలను తీర్చిన ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు

## సుందరయ్యనగర్‌లో పబ్లిక్ కుళాయిలు ప్రారంభించిన ఎమ్మెల్యే



కందుకూరు, మేజర్‌న్యూస్: ఎన్నికల సమయంలో పట్టణంలోని సుందరయ్య కాలనీ ప్రజల దాహార్తిని తీరుస్తానని ఇచ్చిన మాట ను కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు నిలబెట్టుకున్నారు. శుక్రవారం సుందయ్య కాలనీలో ప్రత్యేక పైప్‌లైన్ ద్వారా అక్కడి ప్రజలకు తాగునీటి సరఫరా చేయడంతోపాటు పబ్లిక్ కుళా యిలను ఎమ్మెల్యే నాగేశ్వరరావు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత దశాబ్ద కాలంగా సుందరయ్యనగర్‌లో ఉన్న మంచి నీటి సమస్యకు ఉన్న తాధికా రులకు, ప్రజాప్రతి నిధులకు ఎన్ని సార్లు మొరపెట్టుకున్న పరిష్కారం చూపలేదని, కానీ గత ఎన్నికల ప్రచారంలో భాగంగా సుందరయ్య నగర్ ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం సమస్యను పరిష్కరించామ న్నారు. సుందరయ్య నగర్‌లో అన్ని మౌలిక వసతులు కల్పనకు కృషి చేస్తానని, వర్షాకాలంలో కాలనీ నీటి ముంపుకు గురి కాకుండా ప్రత్యేక స్ట్రోమ్ వాటర్ డ్రైన్ ద్వారా నీటి మరలించి కాలనీ ముప్పుకు గురికా కుండా చేస్తానని ఎమ్మెల్యే స్థానికు లకు తెలిపారు. పట్టణ పార్టీ అధ్య క్షుడు దామా మల్లేశ్వరరావు, వార్డు అధ్యక్షులు అహ్మద్ బాషా, మున్సి పల్ కమిషనర్ కే.అనూష, మున్సి పల్ డి.ఈ గణపతి, పార్టీ నాయ కులు చదలవాడ కొండయ్య, చిలక పాటి మధు, ఐటిడిపి నియోజకర్గం కో ఆర్డీనేటర్ షేక్ మున్నా, టిడిపి నాయకులు షేక్ ఫిరోజ్, షేక్ రూబీ, షేక్ సలాం, ముచ్చు శ్రీను,గడ్డం మాలకొండయ్య, చుండూరి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# పల్లెపండుగ పనుల్లో పురోగతి కనిపించాలి : జిల్లా కలెక్టర్

ఒంగోలు, మేజర్‌న్యూస్: పల్లెపండుగ కార్యక్రమం క్రింద చేపట్టిన రోడ్ల నిర్మాణ పనులలో గణనీయమైన పురోగతి కనిపించాలని జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సా రియా స్పష్టం చేశారు. ఈ పనుల పురోగతిపై సంబం ధిత శాఖల ఉన్నతాధికారులతో శుక్రవారం ప్రకాశం భవనంలో ఆమె సమీక్షించారు. భౌతిక పురోగతితోపాటు బిల్లుల చెల్లింపులోనూ వేగం అవసరమన్నారు. ఈ దిశగా బిల్లులను అప్లోడ్ చేయాలన్నారు. సాంకేతిక సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకురావాలని ఆమె చెప్పారు. ఈ సమావేశంలో డ్వామా పి.డి జోసఫ్ కుమార్, పంచాయతీ రాజ్ ఎస్.సి. జి.బ్రహ్మయ్య, ఈ.ఈ.లు, డి.ఈ.ఈ.లు, ఏ.ఈ.ఈ.లు పాల్గొన్నారు.

## ఉత్సాహంగా ముగ్గుల పోటీలు



ఒంగోలు, మేజర్‌న్యూస్: ఒంగోలు నగరంలో సచివాలయ సిబ్బంది ఒంగోలు నగర పాలక సంస్థ కార్పొరేషన్ ఆవరణలో నిర్వహించిన సంక్రాతి సంబరాలు కార్యక్రమంలో కమీషనర్ నగర పాలక సంస్థ మేయర్ గంగడా సుజాతతో కలిసి పాల్గొన్నారు. ఈ సంక్రాంతి సంబరాలలో భాగంగా, సచివాలయ సిబ్బంది నిర్వహించిన ముగ్గుల పోటీలు, మ్యూజికల్ చైర్, లెమన్ స్పూన్ ఆటలలో సిబ్బంది, మెప్మా సిబ్బంది అందరు చాలా ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ పోటీలలో



విజేతలుగా నిలిచినా విజేతలకు మేయర్, కమీషనర్ బహుమతులు అందచేశారు. సచివాలయ, మెప్మా సిబ్బంది వారి డాన్సులు, పాటలతో సంక్రాంతి సంబరాలను చాల ఉత్సాహంగా నగరపాలక సంస్థ సిబ్బంది తో కలిసి జరుపుకొన్నారు. ఈ కార్యక్రమములో కమీషనర్‌తో పాటు, మేయర్ గంగడా సుజాత, సచివాలయ సిబ్బంది, మెప్మా సిబ్బంది, నగర పాలక సంస్థ సిబ్బంది పాల్గొన్నారు.

## గోమాత సేవలో గొప్ప పుణ్యమున్నది: ఏపీటీడీసి చైర్మన్ డాక్టర్ నూకసాని బాలాజీ

ఒంగోలు, మేజర్‌న్యూస్: ఒంగోలు నగరంలోని గోపాల్ నగర్‌లోని మొదటి లైన్‌లో ఉన్న పుట్టచెట్టు సుబ్రహ్మణ్యేశ్వరస్వామి ఆలయంలో గోపూజ కార్యక్ర మాన్ని ఘనంగా నిర్వహించారు. తుమ్మపూడి హనుమం తరావు, ఆలయ ధర్మకర్త ఎద్దేటి వెంకట సుబ్బారావు సహా అందరూ కలిసి ప్రతి సంవత్సరం ఈ గోపూజ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా ఆలయ నిర్వాహకులు నూకసాని బాలాజీ చేతుల మీదుగా వచ్చిన మహిళా భక్తులకు బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో నిర్వాకులు



తుమ్మపూడి హనుమంతరావు, ఆలయ ధర్మకర్త ఏద్దేటి సుబ్బారావు, గోపాల్ నగర్ వాసులు, ప్రత్యేకించి మహిళా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించాలి:కలెక్టర్

ఒంగోలు, మేజర్‌న్యూస్: 76వ గణతంత్రదిన వేడుకలను ఎలాంటి లోపాలు లేకుండా నిర్వహిం చడంపై జిల్లా యంత్రాంగం ఇప్పటి నుంచే దృష్టి సారిం చాలని జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా ఆదేశిం చారు. ఇందుకు సంబంధించి అన్ని శాఖల ఉన్నతాధికారులతో శుక్రవారం ప్రకాశం భవనంలో ఆమె ప్రత్యేక సమావేశం నిర్వహించారు. శాఖల వారీగా నిర్వహించాల్సిన బాధ్యతలను ఆమె కేటాయించి తగు సూచనలు చేశారు. వి.ఐ.పి. లకు ఆహ్వానం, ప్రోటోకాల్ పాటించడంలో ఏమాత్రం నిర్లక్ష్యం తగదని స్పష్టం చేశారు. వివిధ పథకాలు, జిల్లాలో అమలు చేస్తున్న కార్యక్రమాలను తెలియజేసేలా శకటాలు ఏర్పాటు చేయాలన్నారు. సాంస్కృతిక కార్యక్రమాలకు ఎంపిక చేసే విద్యార్థులను, ప్రశంసా పత్రాలకు ఉత్తమ ఉద్యోగుల ఎంపికను ఈ నెల 20వ తేదీ నాటికే పూర్తి చేయాలని ఆదేశించారు. మారుమూల ప్రాంతాలలోని ప్రతిభ కలిగిన విద్యార్థులకు సైతం గణతంత్రదిన వేడుకలలో ప్రదర్శన ఇచ్చే అవకాశం కల్పించాల్సి ఉంటుందన్నారు. వేడుకలకు వచ్చిన అతిథులకు, వీక్షకులకు స్నాక్స్, తాగునీరు, ఇతర మౌలిక వసతుల కల్పనలో సంబంధిత శాఖలు సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్దేశించారు. ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ ఆర్. గోపాలకృష్ణ, ఏ.ఎస్.పి. అశోక్ బాబు, డి.ఆర్.ఓ. బి. చినఓబులేసు, ఒంగోలు ఆర్.డి.ఓ లక్ష్మీ ప్రసన్న, అన్ని శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# కలిసికట్టుగా పేదరికాన్ని నిర్మూలిద్దాం

**మొదటి పేజీ తరువాయి** తీసుకోవడం అధికారుల బాధ్యతగా వివరించారు. ప్రజలందరికీ మెరుగైన వైద్యం, సురక్షితమైన తాగునీరు సరఫరా, పారిశుధ్యానికి అధిక ప్రాధాన్యత కల్పించాలని అధికారులకు మార్గనిర్దేశం చేశారు. జిల్లా అధికారులలో సమన్వయం లోపించిందన్నారు. పేదరిక నిర్మూలన కోసం ప్రవేశపెట్టిన పథకాలను క్షేత్రస్థాయిలో సమర్థంగా అమలయ్యేలా అధికారులు పర్యవేక్షించాల న్నారు. బాపట్ల జిల్లాలో పేదరికాన్ని ఎలా నిర్మూలిం చాలో, దారిద్ర్య రేఖ దిగువున ఉన్న కుటుంబాలను అభివృద్ధి లోకి తీసుకురావాలనే అంశంపై అధికారులకు సమగ్ర ప్రణాళిక ఉండాలన్నారు. లక్ష్యాలను చేరుకునే దిశగా అధికారులు పనిచేయాలని సూచించారు. కేంద్ర ప్రభుత్వ నిధులతో 67పథకాలు నడుస్తుంటే 44 పథకాల వివరాలను ఇవ్వడంపై అధికారులను ప్రశ్నిం చారు. సమాచారం ఇవ్వలేని పరిస్థితిలో జిల్లా అధికా రులు ఉండరాదని, ఇలాంటివి భవిష్యత్తులో పునరా వృతం కారాదన్నారు. జిల్లా అధికారులు సమగ్ర సమాచారంతో సమావేశాలకు హాజరు కావాలన్నారు. అద్దంకి, పర్చూరు నియోజకవర్గాలకు ఎన్ఎస్‌పి వద్ద ట్రీట్మెంట్ ప్లాంట్ నిర్మిస్తామన్నారు. తాగునీటి సమస్య శాశ్వతంగా పరిష్కారమవుతుందని చెప్పారు. జిల్లాకు అదనపు నిధులు వెచ్చించేలా డిపిఆర్ సిద్ధమవు తుందని పేర్కొన్నారు. ఈ సమావేశంలో జిల్లా సంయుక్త కలెక్టర్ ప్రఖర్ జైన్, జిల్లా రెవెన్యూ అధికారి జి.గంగాధర్ గౌడ్, ప్రకాశం జిల్లా జడ్పీ సీఈవో చిరంజీవి, గుంటూరు జెడ్పీ సీఈవో జ్యోతిబసు, రేపల్లె మున్సిపల్ చైర్‌పర్సన్ కట్ట మంగమ్మ, వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

**విజయవాడ నుంచి గూడూరు వరకు నాల్గో రైల్వేలైను**

విజయవాడ నుంచి గూడూరు వరకు నాల్గో రైల్వే లైన్ మంజూరయ్యిందని బాపట్ల ఎంపి తెన్నేటి కృష్ణప్రసాద్ వెల్లడించారు. స్థానిక కలెక్టరేట్‌లో దిశ(జిల్లా అభివృద్ధి సమన్వయ, పర్యవేక్షణ కమిటీ సమావేశం) చైర్మన్ పార్లమెంట్ సభ్యులు అధ్యక్షతన శుక్రవారం సమావేశం జరిగింది. బాపట్ల జిల్లా అభివృద్ధికి కేంద్రం మంజూరు చేసిన పలు ప్రాజెక్టులను వివరించారు. రేపల్లె నుంచి బాపట్ల వరకు కొత్తగా రైల్వేలైన్ మం జూరు చేస్తూ కేంద్ర రైల్వేశాఖ మంత్రి ఉత్తర్వులు జారీ చేసినట్లు పేర్కొన్నారు. ప్రస్తుతం రైల్వే మూడో లైన నిర్మాణం జరుగుతుండగా నాల్గో రైల్వేలైన్ నిర్మించా లని నాలుగు సార్లు కేంద్ర రైల్వే శాఖ మంత్రిని కలిసి విన్నవించగా మంజూరు చేసినట్లు తెలిపారు. దీంతో జిల్లాల ప్రజల ప్రయాణ ఇబ్బందులన్నీ తొలగిపోతాయ న్నారు. నాల్గో రైల్వే లైన్ నిర్మాణంతో బహుళ ప్రయోజనం ఉంటుందన్నారు. తెనాలి-రేపల్లె రైల్వే మార్గంలో రెండో రైల్వేలైన్ నిర్మాణానికి కేంద్రమంత్రి ఉత్తర్వులు మంజూరు చేశారన్నారు. వేమూరు నియోజకవర్గ ప్రజలకు డెల్టా ఎక్స్‌ప్రెస్ నిలపడానికి కేంద్రం అనుమతులు ఇచ్చిందన్నారు. గుంటూరు-నిజాంపట్నం వరకు నాలుగు రహదారుల గ్రీన్‌ఫీల్డ్ మంజూరయ్యిందని వెల్లడించారు. జిల్లాకు ఎంతో ప్రయోజనం ఉంటుందని వివరించారు. మచిలీపట్నం నుంచి ఒంగోలు వరకు ఉన్న 216 జాతీయ రహదారిని నాలుగు లైన్ల రహదారిగా విస్తరింప చేయడానికి కేంద్రం అనుమతులు ఇస్తూ ఉత్తర్వులు జారీ చేసిందన్నారు. కేంద్రం మంజూరు చేసిన ప్రాజెక్టులన్నీ అమల్లోకి వస్తే జిల్లా అభివృద్ధికి ఎంతగానో దోహదపడుతుందన్నారు.

# ఆదివాసీల జీవితాల్లో విద్యుత్తు వెలుగులు



**మొదటి పేజీ తరువాయి** విద్యుత్ సరఫరా కల్పించారు. ఇంకా 611 కుటుంబాలు టైగర్ రిజర్వ్ జోన్‌లో ఉండటంతో త్వరలోనే సోలార్ బ్యాటరీతో విద్యుత్తు సరఫరా అందిస్తామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా మంత్రి గొట్టిపాటి రవి కుమార్ మాట్లాడుతూ గిరిజనుల్లో చెంచులు చాలా పేదరికంలో ఉన్నారని, వారి జీవన ప్రమాణాలు మెరుపరిచేందుకు కూటమి ప్రభుత్వం కృషి చేస్తోందని తెలిపారు. పేదల సేవే మాధవ సేవ అని ప్రభుత్వం నమ్ముతుందన్నారు. దీనిలో భాగంగానే పలు గిరిజన తండాల్లో విద్యుద్దీకరణ చేపట్టినట్లు పేర్కొన్నారు. త్వరలోనే టైగర్ జోన్‌లో ఉన్న మిగిలిన చెంచుల కుటుంబాలకు సోలార్ ద్వారా విద్యుద్దీకరణ చేపడుతామని స్పష్టం చేశారు. అలానే చెంచుల వ్యవసాయానికి సోలార్ ద్వారా కరెంటు ఇస్తామని హామీ ఇచ్చారు. అన్ని విధాలా ప్రభుత్వం నుంచి వారికి సహాయ సహకారాలు అందిస్తామని పేర్కొన్నారు. చెంచులకు ఉపాధి హామీ పథకంలో భాగంగా పని దినాలు కల్పిస్తామని హామీ ఇచ్చారు. కూటమి ప్రభుత్వంలోనే గిరిజనులకు సమాన హక్కుల కల్పన జరుగుతోందని మంత్రి స్పష్టం చేశారు. గిరిజన ప్రజలకు విద్యుత్ అందించి వారి సమస్య తీర్చడంతో పాటు చెంచు, గిరిజన ప్రజల సమస్యలను మంత్రి నేరుగా తెలుసుకున్నారు. వారి నుంచి అర్జీలను స్వీకరించారు. వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. తొలుత దోర్నాలలో గోకులం షెడ్‌ను మంత్రి ప్రారంభించి మొక్కలు నాటారు. అయినముక్కలలో సీసీ రోడ్డుకు శంకుస్థాపన చేశారు. మోట్లలో శ్రీ సిద్ది మల్లికార్జున స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల అశోక్‌రెడ్డి, యర్రగొండపాలెం నియోజకవర్గ టీడీపీ ఇంచార్జ్ గూడూరి ఎరిక్షన్‌బాబు, జిల్లా అధికారులు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో వేలాది గిరిజన ప్రజలు, టీడీపీ మండల కన్వీనర్. ఏరువా మల్లికార్జునరెడ్డి, జనసేన కన్వీనర్ కేతి వెంకటమురళి, టి.ఎన్.టి.యు.సి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బట్టు సుధాకర్‌రెడ్డి, జిల్లా టి.ఎన్.టి.యు.సి ప్రధాన ఈదర మల్లయ్య, లాయర్ కాశయ్య, దొడ్డ శేషాద్రి, చంటి, ఎస్‌కే బాషా, ఎస్‌కే మాబు, అమ్మిరెడ్డి, వెంకటేశ్వర్ రెడ్డి, శివారెడ్డి, అమ్మిరెడ్డి మల్లారెడ్డి, కూటమి నాయకులు పాల్గొన్నారు.

## పాడి రైతులకు అండగా ప్రభుత్వం



**మొదటి పేజీ తరువాయి** రూ.1.85 లక్షలు, ఆరు పశువులు ఉన్న వారికి రూ.2.30 లక్షల విలువైన మినీగోకులం షెడ్లులను 90 శాతం రాయితీతో మూడు కేటగిరీలుగా రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసిందన్నారు. పాడి రైతులను తమ ప్రభుత్వం ప్రోత్సహిస్తుందని, గతంలోనూ రైతులకు సైలేజ్ గడ్డిని అందించిందని ఆయన గుర్తు చేశారు. పశువుల షెడ్లులు నిర్మించుకునే స్థలం లేనివారికి వాటిని నిలిపి ఉంచేలా పశువుల హాస్టళ్లను ఏర్పాటు చేసే విషయాన్ని కూడా పరిశీలిస్తామన్నారు. స్వయం శక్తితో ఎదిగేవారికి రాష్ట్ర ప్రభుత్వం అండగా ఉంటుందని, వివిధ కార్పొరేషన్ల ద్వారా రుణాలు మంజూరు చేస్తామని అన్నారు. అనంతరం మద్దిపాడు గ్రామంలోని సైడ్ కాలువలు, వీధులను మంత్రి బాల వీరాంజనేయ స్వామి, ఎమ్మెల్యే బి. ఎన్ విజయ్ కుమార్ పరిశీలించారు. కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షులు మండవ జయంత్ బాబు, రాష్ట్ర టిడిపి కార్యనిర్వాహణ కార్యదర్శి అడకా స్వాములు, పశుసంవర్ధక శాఖ జె.డి. బేబీరాణి, డ్వామా పి.డి జోసఫ్ కుమార్, డి.పి.ఓ వెంకట నాయుడు, జిల్లా సాంఘిక సంక్షేమ అధికారి లక్ష్మా నాయక్, తహశీల్దార్ సుజన్ కుమార్, ఇతర అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# రైతుల, పాడి పరిశ్రమ అభివృద్ధి కూటమి లక్ష్యం



దర్శి, మేజర్‌న్యూస్: రైతుల సంక్షేమం ధ్యేయంగా కేంద్ర ప్రభుత్వం ఉపాధి హామీ పథకం ద్వారా గోకుల్ షెడ్యూల్ ప్రారంభించడం ఒక శుభ పరిణామమని దర్శి టిడిపి ఇంచార్జ్ డాక్టర్ లక్ష్మి అభిప్రాయపడ్డారు. దర్శి మండలం బసిరెడ్డి పల్లెలో శుక్రవారం దర్శి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి గోకుల్ షెడ్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా రైతులను ఉద్దేశించి ఆమె మాట్లాడుతూ పాడి పరిశ్రమను అభివృద్ధి పరిచేందుకు రైతుల సంక్షేమం కోసం ఉపాధి హామీ కింద ఆరు గేదెలకు, నాలుగు గేదెలకు అవసరమైన షెడ్‌ల నిర్మాణానికి 90 శాతం కేంద్ర ప్రభుత్వం నిధులు ఇవ్వడం రైతులకు ఎంతో ఉపయోగపడుతుందని అన్నారు. అదేవిధంగా చేతివృత్తుల వారైనా గొర్రెలు, మేకల, కోళ్ల పెంపకం దారులకు కూడా ఈ షెడ్‌లను కేటాయించడం జరిగిందన్నారు. దర్శి నియోజకవర్గంలో దాదాపు 150 షెడ్‌లను మంజూరు చేయడం జరిగిందని ఆమె వివరించారు. ఒక్కో గోకులం షెడ్డు కు లక్షన్నర నుండి 230000 వరకు ఈ పథకం కింద రైతులు అందజేయడం జరుగుతుంది అని తెలిపారు. గ్రామీణ పల్లెల్లో ముఖ్యంగా మహిళలు పాడి పరిశ్రమ ద్వారా ఉపాధి పొందుతున్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ గొట్టిపాటి లక్ష్మితో పాటు టిడిపి యువ నాయకులు డాక్టర్ కడియాల లలిత్ సాగర్, మున్సిపల్ చైర్మన్ నారపుశెట్టి పిచ్చయ్య, ఎన్.ఆర్.జి.ఈ.ఎస్ అధికారులు, దర్శి మండలం, బసిరెడ్డి పల్లి గ్రామంలోని వివిధ హోదాల్లో ఉన్న నాయకులు, మహిళలు, టిడిపి, జనసేన, బిజెపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# దర్గాలో గొట్టిపాటి లక్ష్మి దంపతుల ప్రత్యేక పూజలు



తాళ్లూరు, మేజర్‌న్యూస్: మండలంలోని తూర్పు గంగవరం గ్రామంలో తాళ్లూరులో వెళ్లే రోడ్డులో ఉన్న శ్రీ నాగూర్ మీరా షరీఫ్ దర్గాలో దర్శి నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి గొట్టిపాటి లక్ష్మి, తెలుగుదేశం పార్టీ నాయకులు కడియాల లలిత సాగర్, దర్శి నగర పంచాయతీ చైర్మన్ నారపు శెట్టి పిచ్చయ్య దర్గాలో ప్రత్యేక పూజలు చేశారు. దర్గా కమిటీ వారు సాదరంగా ఆహ్వానించి గొట్టిపాటి లక్ష్మి , లలిత సాగర్ నారపుశెట్టి పిచ్చయ్యను శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షుడు కే.రామ లక్ష్మయ్య, మండల పార్టీ అధ్యక్షుడు ఓబుల్ రెడ్డి, ఎంపీపీ తాటికొండ శ్రీనివాసరావు, పార్లమెంట్ కార్యవర్గ సభ్యులు శాగం కొండా రెడ్డి, వల్లప్పనేని సుబ్బయ్య, క్లస్టర్ ఇంచార్జ్ రాచకొండ వెంకట్రావు, బీసీ సెల్ నాయకులు పిన్నిక రమేష్ బాబు, సీనియర్ నాయకులు సమర, యువనాయకులు ఆదినారాయణ రెడ్డి, చాట్లా డాని, జాస్తి గిరికృష్ణ, సురేష్, సాయి ఉప సర్పంచ్ కాశిరెడ్డి, షేక్ మదార్ వలి, ఎంఎంఎస్ అధ్యక్షురాలు ఎం.సుజాత తదితరులు పాల్గొన్నారు.

# సంస్కృతి, సంప్రదాయాలను ముందుకు తీసుకెళ్లాలి



దర్శి, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని దర్శి ప్రాంతం, రాష్ట్రం ఆర్థికంగా, సామాజికంగా అభివృద్ధి సాధించాలని, ప్రజలు సంతోషంగా ఉండాలనే తాను ఎప్పుడూ ఆ భగవంతుడుని కోరుకుంటానని దర్శి టీడీపీ ఇంచార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి అన్నారు. ప్రజలందరూ బాగుండి మన సంస్కృతి, సంప్రదా యాలను ముందుకు తీసుకెళ్లాలన్నదే తన ప్రార్థనగా ఉంటుందన్నారు. ముక్కోటి ఏకాదశి సందర్భంగా దర్శి మండలం వెంకటాచలంపల్లి శ్రీ వేంకటేశ్వరస్వామి ఆలయంలో గొట్టిపాటి లక్ష్మి ప్రత్యేక పూజలు నిర్వహించారు. శుక్రవారం ఉదయం ఆలయానికి వెళ్లి ఉత్తర ద్వార దర్శనం చేసుకున్నారు. పర్వదినం సందర్భంగా ఆలయ అర్చకులు గొట్టిపాటి లక్ష్మికి స్వాగతం పలికారు. అర్చకులు వేదాశీర్వచనాలు పలికి తీర్థప్రసా దాలు అందజేశారు. అనంతరం లక్ష్మి మాట్లాడుతూ ముక్కోటి ఏకాదశి చాలా పవిత్రమైన, విశేషమైన రోజు అని, వేంకటేశ్వరస్వామిని ఉత్తర ద్వారం నుంచి దర్శించుకునే రోజు అని తెలిపారు. ప్రజలు సుఖసం తోషాలతో ఉండాలని భగవంతుడిని ప్రార్థించినట్లు తెలిపారు.

# నారాయణస్వామి దేవస్థానంలో ముక్కోటి ఏకాదశి



సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: మండలంలోని ప్రముఖ పుణ్యక్షేత్రం శ్రీ మిట్టపాలెం నారాయణస్వామి దేవస్థానం నందు శుక్రవారం ముక్కోటి ఏకాదశి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉత్తర ద్వారం ఏర్పాటుచేసి ప్రత్యేకంగా అలంకరించిన రథం పై శ్రీదేవి భూదేవి శ్రీమహావిష్ణువు సమేత నారాయ ణస్వామి విగ్రహాలను నెలకొల్పి దేవస్థానం కార్యనిర్వహ ణాధికారి గిరిరాజునరసింహబాబు అధ్వర్యంలో అర్చకులు యం.ప్రసాదుశర్మ పంచామృత అభిషేకం ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం దేవస్థానం ఆవరణలో ప్రదక్షిణలు నిర్వహించి నైవేద్యం సమర్పించి భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ సందర్భంగా భక్తులు ఉత్తర ద్వారం గుండా స్వామివార్లను దర్శించుకుని పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో ఇఓ గిరి రాజు నరసింహబాబు దంపతులు, కుటుంబ సభ్యు లు, పలువురు భక్తులు, దేవస్థానం సిబ్బంది పాల్గొన్నారు.

# ఘనంగా వైకుంఠ ఏకాదశి



దొనకొండ, మేజర్‌న్యూస్: స్థానిక నాలుగు రోడ్ల కూడలిలోనీ ఆనంద ఆశ్రమంలో వైకుంఠ ఏకాదశి గోవిందమాంబ అవతరణ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. గోవిందమాంబ సమేత వీరబ్రహ్మేంద్ర స్వామికి అన్నపూర్ణ సహిత కాశి విశ్వేశ్వరునికి పూజారి మణి బాబు శర్మ ఉదయం నుంచే పంచామృత అభిషేకాలు అష్టోత్తర శతనామావళి ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించి రకరకాల పూలతో అందంగా అలంకరించి భజనలు చేసి మహా నైవేద్యం సమర్పించి సామూహిక హారతులు ఇచ్చారు. వచ్చిన భక్తులకు ఆలయ ధర్మకర్త భైరవానంద స్వామి తీర్థప్రసాదలు అందించారు.

# ముక్కోటి సందర్భంగా పోటెత్తిన భక్తులు







అద్దంకి, మేజర్‌న్యూస్:ముక్కోటి ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకొని ఆలయాలకు భక్తులు పోటెత్తారు. ఉత్తర అద్దంకి కాకాని పాలెం లో రంగనాయక స్వామి ఆలయం వద్ద సింగరకొండ ప్రసన్నాంజనేయ స్వామి ఆలయం వద్ద ఉత్తర ద్వారం ద్వారా స్వామివారి దర్శన భాగ్యాన్ని కల్పించారు. కాకానిపాలెం రంగనాయకస్వామి మండపం వద్ద నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. ఉదయం ఆలయంలో భక్తులు పెద్దఎత్తున పూజలు చేశారు. సాయంత్రం నాలుగు గంటలకు చిన్నారుల కోలాట ప్రదర్శన ప్రేక్షకులను ఆకట్టుకుంది. చిన్నారులు జోరుగా కోలాటం ప్రదర్శించారు. సాయంత్రం ఆరు గంటలకు యువత ఆధ్వర్యంలో బృందావన చెక్కభజన నిర్వహించారు. రెండుదశాబ్దాలుగా కాకానిపాలెం యువకులు బృందావన భజన నేర్చుకుంటూ ముక్కోటి పండుగ రోజున ప్రదర్శిస్తున్నారు. కాకానిపాలెం వాసులే కాకుండా పట్టణంలోని పలు చోట్లకు చెందిన ఔత్సాహికులు కోలాటం, బృందావన భజన ఆసాంతం తిలకించారు. రాత్రికి ఇందిరానగర్ వద్ద బాల ప్రసన్నాంజనేయస్వామి ఆలయం వద్ద భోజనసంతర్పణ జరిగింది.

**ముక్కోటి ఏకాదశి సందర్భంగా భక్తులకు ఉత్తర ద్వార దర్శనం**



బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: బాపట్ల పట్టణం చీలు రోడ్డులో వేంచేసి ఉన్న రుక్మిణి సమేత పాండురంగ స్వామి వారి దేవాలయ ప్రాంగణము నందు ధనుర్మాస ఉత్సవాల్లో భాగంగా శుక్రవారం ముక్కోటి ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకొని స్వామివారి ఉత్తర ద్వార దర్శనం ఏర్పాటు చేశారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు.అనంతరం గోదాదేవి అమ్మవారి పాశురాలు విష్ణు సహస్రనామ పారాయణ లలితా సహస్రనామం కృష్ణాష్టకం గోవింద నామాలు పట్టించారు. విచ్చేసిన భక్తులందరికీ తీర్థ ప్రసాద వినియోగ కార్యక్రమాలన్నీ ఆలయ ధర్మకర్త మార్టూరి బద్రీనాథ్ పర్యవేక్షణలో నిర్వహించారని తెలిపారు ఆలయ అర్చకులు రొంపిచర్ల కేశవాచార్యులు.

# వైభవంగా ముక్కోటి ఏకాదశి



తర్లుపాడు, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని తర్లుపాడులో వెలసిన శ్రీ రుక్మిణీ, సత్యభామా సమేత శ్రీ వేణుగోపాలస్వామి దేవస్థానం నందు దేవస్థాన ఆలయ అనువంశిక ధర్మకర్త జవ్వాజి విజయ భాస్కర్ ఆధ్వర్యంలో ముక్కోటి వేడుకలు భక్తుల సమక్షంలో ఎంతో కనువిందుగా నిర్వహించారు. కృతయుగంలో ముర అనే రాక్షసుడు దేవతలను, ఋషులను మరియు ప్రజానీకాన్ని పట్టిపీడిస్తూ క్రూరంగా హింసించేవాడు. ముర అకృత్యాలను భరించలేని దేవతలు శ్రీహరికి తమ గోడు వినిపించడంతో మురాసురుని సంహరించడానికి శ్రీ మహావిష్ణువు బయల్దేరి మురను రాక్షసుని సంహరించడం జరిగింది. ముందుగా ముక్కోటి ఏకాదశి పర్వదినం సందర్భంగా వేణుగోపాలస్వామి దేవస్థానంలో ఆలయ అర్చకులు కారంపూడి రమణాచార్యులు, సాయి మోహన్‌లతో దేవస్థానంలో వేద మంత్రాల నడుమ స్వామివార్లకు ప్రత్యేక పూజలు చేపట్టారు. దేవస్థానంలో ఇది ఏడాది నిర్వహించే ముక్కోటి ఏకాదశి ప్రత్యేక పూజలు నూతనంగా ఉత్తర ద్వారం ఏర్పాటు చేయడంతో భక్తులు స్వామివారిని కనులారా తిలకించారు. ఈ కార్యక్రమానికి మండల ఎస్సై ముఖ్య అతిథిగా హాజరై స్వామివారి పూజలో పాల్గొని ఆశీస్సులను పొందారు. గ్రామస్తుల సహకారంతోనే దేవస్థానానికి కావలసిన రెండు నూతన ద్వారాలు ఏర్పాటు చేయడం జరిగిందని ఆలయ అనువంశత ధర్మకర్త జవ్వాజీ విజయ భాస్కర్ తెలియజేశారు. ప్రతి ఏడాది ముక్కోటి పర్వదినాన్ని పురస్కరించుకొని వాసవి సత్ర సముదాయ సహాయ కార్యదర్శి పోలేపల్లి జనార్ధన్ రావు తన ఆర్థిక సహాయంతో ఏర్పాటు చేసిన లడ్డు వితరణ కార్యక్రమం వచ్చిన భక్తులకు అందజేశారు. ఈ కార్యక్ర మంలో వేణుగోపాలస్వామి వాహన ఉభయ దాతలు, గ్రామ పెద్దలు, మహిళా భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# తిరుమలనాథస్వామి దేవస్థానంలో ముక్కోటి



సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: ముక్కోటి ఏకాదశి సందర్భంగా శుక్రవారం మండలంలోని అయ్యలూరివారిపల్లె సమీపంలో తిరుమలకొండపై వెలసిన శ్రీదేవి భూదేవి సమేత తిరుమలనాథస్వామి దేవస్థానంలో ఉత్తర ద్వార దర్శనం ఏర్పాటుచేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా దేవస్థానం ఆవరణను పూలమాలలతో అలంకరణ చేసి ఉత్తరద్వారం ఏర్పాటు చేసి ఉదయం స్వామివార్లకు పంచామృత అభిషేకం పూజలు నిర్వహించి అనంతరం అలంకరణ చేసి పూజలను నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన పూజాకార్యక్రమంలో పంచాయతీ సర్పంచ్ ముత్యాల భారతి నారాయణరెడ్డి, మండల పరిషత్ ఉపాధ్యక్షురాలు భూమిరెడ్డి ప్రభంజన వెంకటరెడ్డి, పలువురు భక్తులు పాల్గొన్నారు. ఈసందర్భంగా ఉభయదాతలు పట్టువస్త్రాలు సమర్పించారు. అనంతరం భక్తులకు ఉత్తరద్వార దర్శనం చేయించి తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ సందర్భంగా ఉభయదాతలను పట్టువస్త్రాలతో సత్కరించి ఆశీర్వదించారు. అనంతరం భక్తులకు భోజనవితరణ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ముత్యాల భారతి నారాయణరెడ్డి దంపతులు, వైస్ ఎంపిపి భూమిరెడ్డి ప్రభంజన వెంకటరెడ్డి దంపతులు, పలువురు ఉభయులు, స్వామివారి సేవకులు, భక్తులు అధికసంఖ్యలో పాల్గొన్నారు.

# ఘనంగా ముక్కోటి ఏకాదశి



జరుగుమల్లి, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని ముక్కోటి ఏకాదశి పండుగ సందర్భంగా అన్ని గ్రామాలలో వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. మండల పరిధిలోని మండల పరిధిలోని నర్సింగ్ హెూల్ రామలింగరూప శనీశ్వరాలయంలో స్వామివారి ముఖద్వారం దర్శనం దర్శించుకుని దర్శించేందుకు భక్తులు అధిక సంఖ్యలో ఆలయంలో చేరుకున్నారు. దర్శన అనంతరం వచ్చిన భక్తులందరికీ తీర్థప్రసాదాలు స్వీకరించినట్టు రామయ్య తెలిపారు.

# ఘనంగా ముక్కోటి ఏకాదశి వేడుకలు



కందుకూరు, మేజర్‌న్యూస్: వైకుంఠ ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకొని తిరుమల తిరుపతి శ్రీ వేంకటేశ్వర స్వామిని కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు కుటుంబ సభ్యులతో దర్శించుకున్నారు. కలియుగ ప్రత్యక్షదైవం ఆ శ్రీనివాసుని మంగళకరమైన దీవెనలు కందుకూరు నియోజకవర్గం ప్రజలందరికీ కలగాలని కోరుకోవడం జరిగింది.

**కురిచేడులో....**

కురిచేడు మండలంలో అతి ప్రాచీనమైన కొండపైన వెలచిన శ్రీ రాజ్యలక్ష్మి సమేత కోన వల్లభ రాయుడు వైష్ణవ దేవాలయంలో అత్యంత వైభవంగా ముక్కోటి ఏకాదశి పర్వదినాన్ని భక్తులు జరుపుకున్నారు. కోటి పుణ్యాలకు సాటి ఒక ముక్కోటి ఏకాదశి పర్వదినం కావడంతో శుక్రవారం భక్తులు ఎంతో భక్తిశ్రద్ధలతో ఉపవాసాలతో ప్రత్యేక పూజలు చేయడం విశేషం. గంధం గురునాథం ఆధ్వర్యంలో వచ్చిన భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. అలాగే కురిచేడులో ఉన్న శ్రీ కోదండ రామాలయం నందు సీతారామ లక్ష్మణ ఆంజనేయ స్వాముల వారికి ప్రత్యేక పూజలు ఆర్యవైశ్య ఆధ్వర్యంలో జరిగినవి. ఆలయ ప్రాంగణంలో ఉదయాన్నే భక్తులు తలంటు స్నానం చేసి గోదాదేవి చిత్రాన్ని ఏర్పాటు చేసి స్త్రీలు ప్రత్యేక పూజలు సామూహికంగా నిర్వహించారు. అనంతరం ఉత్సవ విగ్రహాలను సుధీర్ పంతులు ఆధ్వర్యంలో వీరి వీధిలో తిప్పుకుంటూ ప్రత్యేక ఆకర్షణంగా పండగ పర్వదినాన్ని జరుపుకోవడం జరిగింది.

**కందుకూరులో...**

వైకుంఠ ఏకాదశి సందర్భంగా పట్టణంలోని మదిరాజ్ పాలెంలో ఏకాదశి పండుగను ఘనంగా నిర్వహించారు. తెల్లవారుజాము నుండే మంగళ వాయిద్యాల మధ్య వేద పండితులు రామాలయంలోని కోదండ రామయ్యకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. పవిత్రమైన ఈరోజున భక్తులు ఉత్తర ద్వారం నుంచి స్వామివారిని దర్శించుకున్నారు. అనంతరం కలియుగ దైవం విష్ణుమూర్తిని ప్రత్యేకంగా అలంకరించి గరుడ వాహనంపై పురవీధులలో గ్రామోత్సవం నిర్వహించారు. నిర్వాహకులు దేవతామూర్తులను ప్రత్యేక పూలలంకరణ చేయడంతో పుర ప్రజలను విశేషంగా ఆకట్టుకుంది.

కార్యక్రమంలో మత్స్యకారుల సంఘం అధ్యక్షులు కొంగల నాగరాజు, రుద్రబోయిన రాజు, మోసంగి కోటేశ్వరరావు, కొండిబోయిన శ్రీనివాసులు, బయ్యా నాంచారయ్య, గుబ్బరబోయిన రామరాజు, బాలిబోయిన తిరుమలరావు, ప్రభాకర్, మోసంగి హరి, రుద్రబోయిన రాజు, పోతురాజు వెంకటేశ్వర్లు, మోసంగి ప్రసాద్, కృష్ణంరాజు, రుద్రబోయిన రాజు, బైనీడీ చిన్నారావ్, నరేష్, వేణు, బాల, హరిబాబు, గోవిందు, సాయిరాజ్, కార్తీక్, చంద్ర, ఓగూరు రమేష్, శ్రీను, నరసింహాం, చెన్నయ్య, మాల్యాద్రి, వెంకటేష్, వెంకటేశ్వర్లు, గుణ, శివ, మధుబాబు, సాయిరాజ్, ప్రసాద్, అనీల్, సుధీర్ తోపాటు స్థానిక యువకులు మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

**చీమకుర్తిలో...**

ముక్కోటి ఏకాదశి వేడుకలు వైభవంగా జరిగాయి. పట్టణంలోని పల్లపోతు వారి వీధిలోని వేణుగోపాల స్వామి ఆలయంలో, సీతారామ స్వామి దేవస్థానంలో స్వామిని దర్శించుకునేందుకు భక్తులతో కిటకటలాడాయి. స్వామిని ఉత్తర ద్వార దర్శనం చేసుకుంటే వైకుంఠ ప్రాప్తి కలుగుతుందని భక్తుల నమ్మకం. తెల్లవారుజాము నుంచే భక్తులు ఆలయాల వద్ద బారులు తీరారు. స్వామి వారిని దర్శించుకుని భక్తి శ్రద్ధలతో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం స్వామివారి ఉత్సవమూర్తులను పట్టణంలో మేళతాళాలతో ఊరేగించారు. ఈ కార్యక్రమాలలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

**కొనకనమిట్లలో...**



జనవరి 10 మండలంలోని వెలుగొండ క్షేత్రములో ముక్కోటి ఏకాదశి సందర్భంగా యాదవ సత్రంలో నూతన అధ్యక్షుడు హరి కుమార్ ఆధ్వర్యంలో వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు,హరిదాసులు, గంగిరెద్దుల విన్యాసాలు, పొట్టేళ్ల పందాలు భక్తులను ఎంతో అలరించాయి. ఈ సందర్భంగా సత్ కమిటీ అధ్యక్షులు పిన్నిక హరికుమార్ యాదవ్ మాట్లాడారు. సత్ర అధ్యక్షుడిగా బాధ్యతలు స్వీకరించిన తర్వాత మొట్టమొదటి ముక్కోటి ఏకాదశి పండుగను అత్యంత ఘనంగా నిర్వహించేందుకు కమిటీ సభ్యులతో చర్చించి శుక్రవారం గంగిరెద్దుల,పొట్టేళ్ల కోలాట ప్రదర్శనలు నిర్వహించటం సంతోషంగా ఉందన్నారు. నూతన అధ్యక్షుడుగా బాధ్యతలు చేపట్టిన హరికుమార్కు జాతీయ బీసీ సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శి పిన్నిక లక్ష్మి ప్రసాద్ యాదవ్, సత్ర కమిటీ సభ్యులు ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో సత్ర కమిటీ సభ్యులు, నాయకులు పాల్గొన్నారు.









## పేదల అభ్యున్నతికి సీఎం చంద్రబాబు ఎనలేని కృషి



మార్టూరు, మేజర్‌న్యూస్: పేద ప్రజలలో వెలుగులు నింపి వారి అభ్యున్నతికి ఎనలేని కృషి చేసే నిరతర శ్రామికుడు ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి ప్రదాత ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అని తెలుగు యువత నాయకులు కావూరి గోపి అన్నారు. శుక్రవారం గుంటూరులో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుని తెలుగు యువత నాయకులు కావూరి గోపి మర్యాద పూర్వకంగా కలిసి ముందస్తు సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మీ సారథ్యంలోని ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని గోపి ఆకాంక్షించారు.

## గోకులం షెడ్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే దామచర్ల





కొత్తపట్నం, మేజర్‌న్యూస్: పాడి రైతులకు అన్నీ విధాలుగా కూటమి ప్రభుత్వం అండగా ఉంటుందని ఒంగోలు శాసన సభ్యులు దామచర్ల జనార్ధన్ అన్నారు. మండల కేంద్రమైన కొత్తపట్నంలో గోకులం షెడ్‌ను ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్ ప్రారంభించారు. శుక్రవారం సాయంత్రం పులి ఆదిలక్ష్మికి చెందిన గోకులం షెడ్‌ను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జిల్లా టిడిపి నాయకులు సుబ్బారావు, మండల టిడిపి అధ్యక్షులు ద్వారగోపుల శ్రీనివాసరెడ్డి, రామచంద్రగౌడ్, ఎన్ఆర్ ఈజీఎస్‌జేఈ చంద్ర, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

**శుక్రవారం రాత్రి ఒంగోలు నగరంలోని మస్తాన్ దర్గా నందు గంధ మహోత్సవంలో పాల్గొన్న ఒంగోలు నియోజకవర్గ శాసనసభ్యులు దామచర్ల జనార్ధన్**



## గ్రామ, వార్డు సచివాలయ ఉద్యోగుల సంఘం క్యాలెండర్‌ను ఆవిష్కరించిన మంత్రి స్వామి



ఒంగోలు, మేజర్‌న్యూస్: గ్రామ, వార్డు సచివాలయ ఉద్యోగుల సంఘం నూతన క్యాలెండర్, డైరీని ఆశాఖామంత్రి డా. డోల బాలవీరాంజనేయ స్వామి ఆవిష్కరించారు. శుక్రవారం వెలగపూడి సచివాలయంలో మంత్రి కార్యాలయంలో ఈ కార్యక్రమం జరిగింది. అనంతరం ప్రస్తుతం సచివాలయ ఉద్యోగులు ఎదుర్కొంటున్న పలు సమస్యలను మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. సానుకూలంగా స్పందించి ఉద్యోగులకు పని ఒత్తులు తగ్గించే విధంగా తగుచర్యలు చేపడతామన్నారు. సంఘ రాష్ట్ర అధ్యక్షులు గునిపే రాజేష్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీరామ అజయ్ కుమార్, ట్రెజరర్ బెల్లంకొండ పాండురంగ, ఆర్గనైజింగ్ సెక్రటరీ విజయ గాంధీ, వైస్ ప్రెసిడెంట్ కడలి బాలాజీ, రాష్ట్ర కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## జూదం నిర్వహిస్తే కఠిన చర్యలు: సిఐ

దర్శి, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని దర్శి పోలీస్ సర్కిల్ పరిధిలో కోడి పందేలు, పేకాట, జూదం నిర్వహించిన, ఆడిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని దర్శి సిఐ వై.రామారావు హెచ్చరించారు. గతంలో సర్కిల్ పరిధిలోని దర్శి, ముండ్లమూరు తాళ్లూరు, ముండ్లమూరు మండలంలో గతంలో కోడి పందేలు, పేకాట, జూదలు ఆడి పట్టుబడిన వారి వివరాలు సేకరించి వారిపై పూర్తి స్థాయిలో నిఘా ఏర్పాటు చేసినట్లు సిఐ తెలిపారు. ప్రశాంత వాతావరణంలో సంక్రాంతి వేడుకలు జరుపుకోవాలని సిఐ తెలిపారు.

## కనువిందుగా సంక్రాంతి సంబరాలు



కందుకూరురూరల్, మేజర్‌న్యూస్: పట్టణంలోని స్థానిక పామూరు రోడ్ లోని బిఆర్ ఆక్స్‌ఫర్డ్ ఒలంపియాడ్ స్కూల్ నందు ముందస్తు సంక్రాంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. విద్యార్థిని, విద్యార్థులు సాంప్రదాయ వస్త్రాలంకరణతో అలరించారు. చిన్నపిల్లలకు ఎటువంటి దిష్టి, దోషాలు కలగకుండా భోగి పండ్లు పోశారు. ఈ సందర్భంగా బి.ఆర్ ఆక్స్ ఫర్డ్ విద్యాసంస్థల చైర్మన్ ఉన్నం భాస్కర రావు మాట్లాడుతూ సంక్రాంతి అంటేనే భోగ భాగ్యాలతో,సిరి సంపదలతో ప్రతి ఇల్లు కళకళలాడుతూ ఉండే పండుగని ఈ పండుగను మీ కుటుంబ సభ్యులతో హాయిగా జరుపుకోవాలని ముందస్తుగా విద్యార్థులకి, తల్లిదండ్రులకి, ఉపాధ్యాయులకు సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేశారు. విద్యాసంస్థల డైరెక్టర్ జి.బాల భాస్కరరావు మాట్లాడుతూ మన తెలుగువారి సంస్కృతి సంప్రదాయాలను భవితకు తెలియజేయడం ఈ సంక్రాంతి సంబరాల ముఖ్య ఉద్దేశమని తెలియజేశారు.



ఈ కార్యక్రమంలో విద్యా సంస్థల కరస్పాండెంట్ బండి వెంకటేశ్వర్లు, డైరెక్టర్ బి.నరేంద్ర బాబు,స్కూల్ డీన్, ప్రిన్సిపాల్స్, విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయ సిబ్బంది పాల్గొన్నారు.

## ఎన్ఎన్వి కండ్రికలో రీసర్వేపై అవగాహన




జరుగుమల్లి, మేజర్న్యూస్: మండల పరిధిలోని నందన వనం గ్రామపంచాయతీ పరిధిలో ఎన్ఎన్వి కండ్రికలో రీ సర్వేపై అవగాహన సదస్సు కార్యక్రమం శుక్రవారం మండల సర్వేయర్ బాబురావు ఆధ్వర్యంలో చేపట్టారు. ఈ సదస్సుకు మండల తాసిల్దార్ బి.జనార్ధన్ ప్రత్యేక అధికారి భాస్కర్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. రీ సర్వేపై ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా రైతులను ఉద్దేశించి వారు మాట్లాడుతూ రీ సర్వే వచ్చిన సర్వే బంధానికి, రైతులందరికీ మీ పొలం గట్లు చూపించుకొని అందుకు సంబంధించిన డాక్యుమెంట్లను ఇచ్చి మీ పొలంకు ఈ సర్వే చేయించుకోవాలని ఈ సదస్సులో రైతులకు అవగాహన కల్పించినట్లు వారు తెలిపారు. వీరి వెంట వీఆర్వో చైతన్య మండల టిడిపి సీనియర్ నాయకుడు కోనూరి సుబ్బారావు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## సువర్ణ కిరీటధారణలో శ్రీనివాసుడు



చీరాల, మేజర్న్యూస్: మండల పరిధిలోని చీరాలలో ముక్కోటి ఏకాదశి సందర్భంగా చీరాల ఆర్టీసీ బస్టాండ్ ప్రాంగణంలో కొలువుదీరినా పద్మావతి సమేత శ్రీ వెంకటేశ్వరస్వామి ఆలయంలో సువర్ణ కిరీట ధారణలో శ్రీనివాసుడు భక్తులకు దర్శనమిచ్చారు. భక్తులు తెల్లవారు జాము నుంచి ఉత్తర ద్వారం ద్వారా దేవతామూర్తులను భక్తులు దర్శించుకున్నారు. ఆలయ ప్రాంగణంలో వివిధ రకాల పుష్పాలతో ఏర్పాటు చేసిన వెంకటేశ్వర స్వామి శంకు చక్రాలు, నామాలు భక్తులను ఆకట్టుకున్నాయి.

## యార్రా కిరణ్ మృతి పార్టీకి తీరని లోటు



జరుగుమలి, మేజర్న్యూస్: అంచలంచెలుగా ఎదిగే క్రమంలో ఒక్కసారి కుప్పకూరి గుండెపోటుతో మృతి చెందడం పార్టీకి తీరని రోడ్డు అని కొండేపి నియోజకవర్గ టిడిపి సీనియర్ నాయకుడు మాజీ జెడ్పిటిసి దామచర్ల పూర్ణ చంద్ర రావు పేర్కొన్నారు. శుక్రవారం మండల పరిధి లోని కే.బిట్రగుంట గ్రామంలో ఈనెల 8వ తేదీన ఎర్ర కిరణ్ గుండెపోటుతో మృతి చెందారు. శుక్రవారం స్వగ్రా మం కే.బిట్రగుంట గ్రామంలో అంత్యక్రియలు ఏర్పాటు కు సిద్ధం చేశారు. అయితే ఈ విషయం తెలుసు కున్న కొండేపి నియోజకవర్గ టిడిపి నాయకులు, మాజీ జెడ్పిటిసి దామచర్ల పూర్ణచంద్రరావు కిరణ్ మృతదేహానికి పూల మాలవేసి నివాళులర్పించారు. వీరితోపాటు ఉప్పర హాస్పిటల్ వైద్యులు ప్రకాష్ రావు మాజీ ఎంపీపీ బెల్లం సత్యనారాయణ పలువురు టిడిపి నాయకులు పూలమాలవేసి నివాళులు అర్పించారు.

## ప్రత్యేక పూజలో నామన



బాపట్ల టౌన్, మేజర్న్యూస్: కలియుగ ప్రత్యక్ష దైవం శ్రీ శ్రీనివాసుని మంగళకరమైన దీవెనలు బాపట్ల నియోజకవర్గ ప్రజలందరికీ కలగాలని ఆ వైకుంఠనాధుని కోరు కుంటూ వైకుంఠ ఏకాదశి రోజు బాపట్ల భవనారాయణ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు బాపట్ల నియోజకవర్గం జనసేన పార్టీ సమన్వయకర్త నామన వెంకట శివన్నారాయణ. నామన దంపతులను శాలువాతో సత్కరించి తీర్థప్రసాదాలు అందించారు.

# ప్రభుత్వ పాఠశాల వ్యవస్థను పటిష్టం చేయాలి : ఏపిటియఫ్




బాపట్ల, మేజర్న్యూస్: ఏ.పి.టీచర్స్ ఫెడరేషన్ బాపట్ల జిల్లా శాఖ ఆధ్వర్యంలో కామ్రేడ్ నూతలపాటి పరమేశ్వర రావు తృతీయ వర్ధంతి సందర్భంగా విద్యా సదస్సు బాపట్ల లో శుక్రవారం సూర్యకాళీ ఫంక్షన్ ప్లాజాలో జరిగింది. ప్రారం భ సమావేశానికి అధ్యక్షత వహించిన జిల్లా శాఖ అధ్యక్షులు ఏ శేఖర్ బాబు మాట్లాడుతూ తొలితరం మలితరం ల మధ్య వారధిగా నూతలపాటి పరమేశ్వర రావు తమ ప్రజ్ఞాపాటవాలతో క్రియాశీల కార్యకర్తల నిర్మా ణంలో అద్భుతమైన పాత్ర పోషించారని ఉపాధ్యాయులలో ప్రగతిశీల భావాలు నింపి ప్రభుత్వ విద్య పటిష్టతకు కృషి చేశారని, ఆయన జీవితం ఆదర్శప్రాయం అని అన్నారు. ముఖ్య అతిథిగా హాజరైన రాష్ట్ర అధ్యక్షులు చెన్నుపాటి మంజుల మాట్లాడుతూ నూత లపాటి పరమేశ్వర రావు తన జీవిత పర్యంతం ఏపీటీఎఫ్ ను శ్వాసించారని, ఏపీటీఎఫ్ చరిత్రను తెలుపుతూ, విధానపత్ర రూపకర్తగా అహరహం కృషి చేశారని అన్నారు. జిల్లా శాఖ ప్రధాన కార్యదర్శి పి.డి.సోషలిజం మాట్లాడుతూ మహాసభల నిర్వహణ, ఉపాధ్యాయ పత్రికను నిరాటంకంగా వెలువరించడం, డైరీలు జీవోల పుస్తకాలు ప్రచురణలతో పరమేశ్వర రావు నిరంతర పర్యవేక్షణ ఉపాధ్యాయ ఉద్యమానికి ఎంతగానో దోహదపడిందన్నారు. సమావేశంలో ఎం పద్మావతి, కె.బసవలింగారావు,ఎం.డి ఖాలిద్, వి.వి రవికు మార్, డి శ్రీనివాసులు, వై నేతాంజనేయ ప్రసాద్, ఐ విజయ సారథి, బి.రఘుబాబు, మాడుగుల కిషోర్, జిల్లా సబ్ కమిటీ సభ్యులు రాష్ట్ర కౌన్సిలర్లు జిల్లాలోని మండల పట్టణ శాఖల బాధ్యులు, కార్యకర్తలు, ఉపాధ్యాయులు, నిజాంపట్నం మండల విద్యాశాఖాధికారి శోభాచంద్ 350 మంది పాల్గొన్నారు.

# నేటి బాలలే రేపటి పౌరులుగా తీర్చిదిద్దాలి



జరుగుమల్లి, మేజర్న్యూస్: బాలలను చక్కగా పాఠశాలలో విద్యాబోధన అందిస్తూ నేటి బాలులే రేపటి పౌరులుగా తీర్చిదిద్దాల్సిన బాధ్యత అంగన్వాడి కార్యకర్తలపై ఉందని ఎంపీడీవో ఎంవి రమణమూర్తి పేర్కొన్నారు. శుక్రవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో బంగారు బాలుల భవిష్యత్తుపై ప్రణాళిక శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ శిక్షణ కార్యక్రమం కు జరుగుమల్లి కామేపల్లి సెక్టార్ పరిధిలో అంగన్వాడి కార్యకర్తలు పలు సలహాలు, సూచ నలు ఇవ్వడం జరిగింది. ప్రధానంగా బాలుల బంగారు భవి ష్యత్తు బాధిత అంగన్వాడి కార్యకర్తలు ప్రధాన కీలకమ న్నారు. యుక్త వయసు రాగానే కిషోర్ బాలికలకు తీసుకోవా ల్సిన జాగ్రత్తలు ఈ శిక్షణలో అవగా హన కల్పించడం జరిగిందన్నారు. బాల్య వివాహం అరికట్టేందుకు ఒక ప్రణాళిక సిద్ధం చేసుకోవాలన్నారు. ప్రధానంగా గ్రామాల్లో 13 నుంచి 18 సంవత్సరాలు లోపు పిల్లలకు పెళ్లిళ్లు చేస్తున్నట్లు తెలిస్తే వెంటనే ఆయా అంగన్వాడి కార్యకర్తలు అందుబా టులో ఉన్న సూపర్వైజర్లకు, పోలీసులకు సమాచారం అంది ంచాలన్నారు. ఈ శిక్షణ కార్యక్రమంలో వెలుగు ఏపీఎం జయరాజ్, ఈవో ఆర్డి ఏడుకొండలు, టంగుటూరు ఐసిడి ఎస్ ప్రాజెక్ట్ అధికారి కే.మల్లేశ్వరి, సూపర్వైజర్లు పి.భారతి, ఎల్.విజయ, జరుగుమల్లి ప్రాథమిక వైద్యాధికారి కావ్య పాల్గొన్నారు.

# పార్టీ కార్యాలయంలో మంత్రి అనగాని జన్మదిన వేడుకలు



నిజాంపట్నం, మేజర్న్యూస్: రాష్ట్ర రెవిన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ పుట్టినరోజు వేడుకలు మండల కేంద్రమైన నిజాంపట్నం అగ్నికుల క్షత్రియ రాష్ట్ర కార్పొరేషన్ డైరెక్టర్ మరియు టిడిపి సీనియర్ నాయకుడు బొమ్మిడి రామకృష్ణ ఆధ్వర్యంలో శుక్రవారం పార్టీ కార్యాలయంలో నాయకులు కార్యకర్తలు, అభిమానుల మధ్య మంత్రి అనగాని పుట్టినరోజు వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు జిందాబాద్, మంత్రి అనగాని నాయకత్వం వర్ధిల్లాలి అనే నినాదాలతో కేకును కత్తిరించి పంపిణీ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు బోటు యూనియన్ అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్ నరసింహమూర్తి నాయుడు, ఇమ్రాన్ ఖాన్, జిలాని, ఖాదర్ బాబు, గాలి వాసు, బి సాయిబాబు, బి. నరసింహారావు, దాసరి బిక్షాలు, సున్నంపూడి రాజేష్, నాగిడి బాలసుందరం నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

# జడ్పిటిసి నర్రా సుబ్బయ్య ఆధ్వర్యంలో అనగాని జన్మదిన వేడుకలు



నిజాంపట్నం, మేజర్ న్యూస్: ఈనెల 10వ తేదీన రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ జన్మదిన వేడుకలు పురస్కరించుకొని గత పదిరోజులనుండి నియోజకవర్గంలోని టిడిపి నాయకులు కార్యకర్తలు సోషల్ మీడియాలో మంత్రి అనగానికి ముందస్తు హ్యాపీ బర్తడే శుభాకాంక్షలు తెలుపుతూ సందడి చేస్తున్న సంగతి మనము చూస్తున్నాం అలాగే శుక్రవారం రాష్ట్ర మంత్రి అనగాని పుట్టినరోజు పురస్కరించుకుని మండలం కేంద్రమైన నిజాంపట్నంలో జడ్పిటిసి సభ్యులు నర్రా సుబ్బయ్య ఆధ్వర్యంలో నాయకులు, కార్యకర్తలు, అభిమానుల మధ్య వందల సంఖ్యలో సుబ్బయ్య నివాసంలో భారీ కేకును కత్తిరించి పంపిణీ చేసి చేశారు. ఈ కార్యక్రమంలో దిండి మాజీ సర్పంచ్ వేమినేని వెంకటరమణ (బుల్లి బాబు), సాగునీటి అధ్యక్షుడు నక్కల పోలు రాజు, కూచినపూడి మార్కెట్ యార్డ్ డైరెక్టర్ కొనికి వెంకట్రావు, ఖాదర్ బాబు, సునీల్, నర్రా సుబ్బయ్య (ఎక్స్ ఆర్మీ), నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

# మున్సిపల్ కార్మికులు ఆందోళన



గిద్దలూరు, మేజర్న్యూస్: నగర పంచాయతీ కార్యాలయం దగ్గర 2023 డిసెంబర్ 26 నుండి 2024 జనవరి 10 వరకు రాష్ట్ర వ్యాప్తంగా మున్సిపల్ కార్మికులు సమ్మె చేయడంతో అప్పటి రాష్ట్ర ప్రభుత్వం మున్సిపల్ కార్మికులు సమ్మె విరమింప చేసేందుకు మున్సిపల్ వర్కర్స్ యూనియన్ తో చేసుకున్న సమ్మె ఒప్పందాలకు జీవోలు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ ఈరోజు గిద్దలూరు నగర పంచాయతీ కార్యాలయం దగ్గర ఏపీ మున్సిపల్ వర్కర్స్ ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో నిరసన తెలియజేయడం జరిగింది. ఈ సందర్భంగా మున్సిపల్ వర్కర్స్ యూనియన్ అధ్యక్ష కార్యదర్శులు ఎం.మురళి, జి.నాగయ్య మాట్లాడుతూ గత ప్రభుత్వంలో 17 రోజులు రాష్ట్రవ్యాప్తంగా మున్సిపల్ కార్మికులు సమ్మె చేయడంతో ప్రభుత్వం అనేక డిమాండ్లపై ఒప్పందం చేసుకొని నేటికీ ఆ డిమాండ్లు అమలు కోసం జీవోలు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం గిద్దలూరు నగర పంచాయతీ కార్యాలయం దగ్గర నిరసన తెలియజేస్తున్నామన్నారు. ఈ నెల 24వ తేదీన మున్సిపల్ కార్మికుల సమస్యలపై ఫైనల్స్ డిపార్ట్మెంట్కి పంపించిన ఫైలను కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఫైల్ వెనక్కి పంపించిందని అన్నారు. ఈ నిరసన కార్యక్రమంలో సిఐటియు నాయకులు ఆవులయ్య, మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నాయకులు పి. పాపయ్య, కే.బాలయ్య, డి.వెంకటయ్య, సుబ్బమ్మ, చెన్నమ్మ తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా నగరోత్సవం



చీరాల, మేజర్న్యూస్: మండలంలో వైకుంఠ ఏకాదశి సందర్భంగా వీర రాఘవ స్వామి గరుడ వాహనంపై భక్తులకు ఉత్తర ద్వార దర్శనం ద్వారా దర్శనమిచ్చారు. అనంతరం నగరోత్సవం అత్యంత వైభవంగా జరిగింది. భక్తులు అత్యధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని ఆలయ కార్యనిర్వాహణాధికారి చిన్ని కృపారావు నిర్వహించారు. భక్తులకు ఎటువంటి అసౌకర్యం లేకుండా చేశారు ఆలయమునకు వచ్చిన భక్తులకు అర్చక స్వామి తీర్థ ప్రసాద వినియోగ కార్యక్రమం జరిపారు.

## బట్టు విద్యాసంస్థల్లో సంక్రాంతి ముగ్గుల పోటీలు



పెద్ద దోర్నాల, మేజర్న్యూస్: మండల పరిధిలోని పెద్దదోర్నాలలో బట్టు విద్యా సంస్థల ఆధ్వర్యంలో సంక్రాంతి పండగను పురస్కరించుకొని ఎర్రగొండపాలెం తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి గూడూరి ఎరిక్షన్ బాబు బట్టు విద్యాసంస్థల ఆధ్వర్యంలో నిర్వహించిన సంక్రాంతి ముగ్గుల పోటీలను శుక్రవారం గూడూరి ఎరిక్షన్ బాబు ప్రారంభించారు. ఈ పోటీల్లో పెద్ద ఎత్తున మహిళలు, కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు. ముగ్గుల పోటీల్లో గెలిచిన విజేతలకు మొదటి, రెండో, మూడవ, నాలుగో బహుమతి అందజేశారు. కార్యక్రమంలో బట్టు విద్యాసంస్థ చైర్మన్ బట్టు రమణారెడ్డి, బట్టు సుధాకర్ రెడ్డి, తెలుగుదేశం కన్వీనర్ ఏరువా మల్లికార్జునరెడ్డి, జనసేన కన్వీనర్ కేతి వెంకట మురళి, దేవయ్య, టి.ఎన్.టి.యు.సి జిల్లా ప్రధాన కార్యదర్శి ఈదర మల్లయ్య, దొడ్డ శేషాద్రి, చంటి, సిబ్బంది, కూటమి నాయకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## భూముల రీసర్వేపై అవగాహన ర్యాలీ




సి.ఎస్.పురం, మేజర్న్యూస్: రాష్ట్ర ప్రభుత్వం ఈనెల 20వతేది నుండి ఆంధ్రప్రదేశ్ రీసర్వే ప్రాజెక్టు కింద చేపట్టనున్న భూముల రీసర్వేపై రైతులు అవగాహన కలిగి ఉండాలని మండల తహశీల్దార్ డి.మంజునాధరెడ్డి అన్నారు. శుక్రవారం మండలంలోని కొండబోయినపల్లె రెవెన్యూ గ్రామంలో రీసర్వేపై గ్రామసభ నిర్వహించి రైతులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా తహశీల్దార్ మాట్లాడుతూ గ్రామాల్లో రీసర్వేకు రైతులు సహకరించి వివాదాలకు తావులేకుండా తమభూములకు సంభందించి ఆధారాలతో హద్దులు ఏర్పాటు చేస్తామని అదేవిధంగా రీసర్వే రైతులకు ఉపయోగకరం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ డి.మంజునాధరెడ్డి, సర్వేయర్ బ్రహ్మానందరెడ్డి, శ్రీరామ్, మండల టిడిపి నాయకులు బొర్రాజు నారాయణ(రష్యా), రెవెన్యూ సిబ్బంది నాగూర్, గ్రామస్థులు పాల్గొన్నారు.



## ఇంజనీర్ కన్స్ట్రక్షన్ సర్కిల్ సూపరింటెండెంట్‌ను కలిసిన కిరణ్‌కుమార్‌రెడ్డి బృందం

ఒంగోలు, మేజర్‌న్యూస్ : ఇంజనీర్ కన్స్ట్రక్షన్ సర్కిల్ సూపరిండెంట్ ఎస్. అబుతలామ్‌ను ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు చిన్నప రెడ్డి కిరణ్ కుమార్ రెడ్డి కలిశారు. బృంద సభ్యులతో ఆయన కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి పుష్ప గుచ్ఛం అందజేశారు. ఈ సందర్భంగా నూతన సంవత్సర శుభాకాంక్షలను తెలియజేశారు. అనంతరం గత నాలుగు నెలలుగా పెండింగ్లో ఉన్న దివ్య జ్యోతి ప్రమోషన్ గురించి మాట్లాడారు. సూపరిండెంట్ ఇంజనీర్ ఈ విషయంలో సానుకూలంగా స్పందించి సంక్రాంతి సెలవుల అనంతరం ప్రమోషన్ విషయంలో తగు చర్యలు తీసుకుంటానని పేర్కొన్నారు. సూపరింటెండెంట్‌ను కలిసిన వారిలో జిల్లా కార్యదర్శి పి.వర కుమార్, కోశాధికారి ఈదర విజయభాను, ఒంగోలు పట్టణ కార్యదర్శి మోటా ఈదర శ్రీనివాసరావు, యం. యేసురత్నం, మన్నం చెంచరావు, సుమతి ప్రసన్న కుమారి, శ్రీనివాసులు, చంద్రశేఖర్ పాల్గొన్నారు.

## క్విస్‌లో ఉత్సాహంగా సంక్రాంతి సంబరాలు



ఒంగోలు, మేజర్‌న్యూస్: ఒంగోలులోని క్విస్ హైస్కూల్‌లో సంక్రాంతి సంబరాలు ఉత్సాహంగా సాగాయి. విద్యార్థులు సంప్రదాయ దుస్తుల్లో మెరిసిపోయారు. ఉపాధ్యాయులు విద్యార్థులకు భోగిపండ్లు పోసి ఆశీర్వదించారు. విద్యార్థులు గాలిపటాలు ఎగరేసి మురిసిపోయారు. సంక్రాంతి పాటలకు విద్యార్థినీ, విద్యార్థులు డ్యాన్సులు వేసి అలరించారు. అనంతరం భోగి మంటలు వేసి సందడి చేశారు. కార్యక్రమంలో క్విస్ స్కూల్ ప్రిన్సిపల్ కమలేశ్వరి, ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.

## బంగారు బాల్యంపై అధికారుల సమావేశం

సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారీయా ఆదేశాలమేరకు ప్రతినెలా రెండవ శుక్రవారం నిర్వహిస్తున్న బంగారు బాల్యం కార్యక్రమంపై శుక్రవారం స్థానిక మండలపరిషత్ కార్యాలయంలో మండల స్థాయి అధికారులు స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మండలంలో గ్రామాల్లో బంగారుబాల్యం కార్యక్రమంపై క్షేత్రస్థాయిలో ప్రజలకు అవగాహన కల్పించాలని అదేవిధంగా అన్నిశాఖల సిబ్బందిని బంగారు బాల్యం కార్యక్రమం చేపట్టి ప్రజల్లో చైతన్యం తీసుకువచ్చేలా కృషిచేయాలని పలు అంశాలపై చర్చించారు. ఈ సమావేశంలో ఎంపిడిఓ యం.రంగసుబ్బారాయుడు, తహశీల్దార్ డి.మంజునాథరెడ్డి, మండల పరిషత్ సిబ్బంది, ఇసిడియస్ సూపరవైజర్ దేవకృపావరం, వెలుగు సిసి కాశయ్య, స్వయంకృషి షేక్ నాయబ్ రసూల్ తదితరులు ఉన్నారు.



# పేదలందరికీ ఇళ్ల స్థలాలివ్వాలి

**సిపిఐ, ఏపీ వ్యవసాయ కార్మిక సంఘం మహా ధర్నా, కలెక్టర్‌కు వినతి**



ఒంగోలు, మేజర్‌న్యూస్: ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఎన్నికల హామీలో భాగంగా అర్హులైన పేదలకు ఇస్తానన్న నివేశిత స్థలాలను వెంటనే మంజూరు చేయాలని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎంఎల్ నారాయణ డిమాండ్ చేశారు. సిపిఐ, ఏపీ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర సమితుల పిలుపు మేరకు పేదలకు నివేశిత స్థలాలు ఇవ్వాలని, భూమిలేని పేదలకు సాగు భూమి ఇవ్వాలని డిమాండ్ చేస్తూ ప్రకాశం జిల్లా ఒంగోలులోని కలెక్టర్ కార్యాలయం ఎదుట సిపిఐ, ఏపీ వ్యవసాయ కార్మిక సంఘం ప్రకాశం జిల్లా సమితుల ఆధ్వర్యంలో శుక్రవారం మహాధర్నా నిర్వహించారు. ఈధర్నా కార్యక్రమానికి సిపిఐ ఒంగోలు నగర కార్యదర్శి కొత్తకోట వెంకటేశ్వర్లు అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యదర్శి ఎంఎల్ నారాయణ మాట్లాడుతూ ఎన్నికలకు ముందు చంద్రబాబు నాయుడు పట్టణ ప్రాంతంలో రెండు సెంట్లు, గ్రామీణ ప్రాంతంలో మూడు సెంట్లు వంతున నివేశిత స్థలాలు ఇస్తామని హామీ ఇచ్చారన్నారు. ఏపీ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కే. వీరారెడ్డి, డిహెచ్‌పిఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కరవది సుబ్బారావులు మాట్లాడారు. ధర్నా అనంతరం కలెక్టర్‌కు సిపిఐ, ఏపీ వ్యవసాయ కార్మిక సంఘం ప్రతినిధులు వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు అందే నరసయ్య, ఆర్ రామకృష్ణ,సయ్యద్ మౌలాలి, పి.ప్రభాకర్, యం.విజయ, ఎస్ రావమ్మ, ఆర్.లక్ష్మి, జి పి రామారావు,ఎస్.కె.వై. పెదమస్తాన్,బాల్ రెడ్డి, యస్.డి.సర్దార్, గద్దల రవి, ఒంగోలు నగర సహాయ కార్యదర్శి శ్రీరామ శ్రీనివాసరావు, యం.ఏ.సలార్, లక్ష్మయ్య, కైలా అజయ్ తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేద యువకునికి హెల్పింగ్ హాండ్స్ చేయూత



మార్టూరు, మేజర్‌న్యూస్: తోడు, నీడ, లేని అనారోగ్య యువకునికి చేయూత నిచ్చింది. మార్టూరు గ్రామం గొట్టిపాటి హనుమంతరావు కాలనీలో నివాసం ఉంటున్న పటాన్ సుభాని కుమారుడు పఠాన్ జబ్బర్ వయసు సుమారు 22సంవత్సరాలు కలిగిన యువకునికి వారి తల్లి పరంగా సోకిన డయాలసిస్ వ్యాధితో (రెండు కిడ్నీలు పూర్తిగా పాడైపోయి) వారి తల్లి కూడా కొన్ని సంవత్సరాల క్రితం ఇదే వ్యాధితో మరణించారు. వారి తండ్రికి గత కొంతకాలంగా గుండెకి సంబంధించిన వ్యాధితో బాధపడుతూ వీళ్ళకి జీవనోపాధి చేయుటలో ఎటువంటి ఆసరా లేక బాధపడుతున్న సమయంలో విషయం తెలుసుకున్న హెల్పింగ్ హాండ్స్ వెంటనే స్పందించి కమిటీ సభ్యులు ఆ యువకుడి వద్దకు వెళ్లి, పరామర్శించి కమిటీ తరపున రూ.5వేలు, 25 కిలోల బియ్యం బస్తా ఇవ్వటం జరిగింది. ఈ కార్యక్రమంలో కమిటీ అధ్యక్షులు పఠాన్ ఖాదర్‌వలి, కే.హరిబాబు (రిటైర్ ఎస్సై), శిల్పాలు కోటీశ్వరరావు, ముల్లా మీరావలి, బొల్లాపల్లి పాల్, బాషా, (కేబుల్ జిహెచ్‌నగర్) పంచాయతీ మహేశ్వ రరావు, పాల చౌదరి, పఠాన్ బాషా, టైలర్ బొల్లాపల్లి బెన్ని బాబు (రిపోర్టర్) పాల్గొన్నారు.

## మరణించిన కానిస్టేబుల్ కుటుంబానికి అండగా పోలీసులు



ఒంగోలు, మేజర్‌న్యూస్: మరణించిన సహోద్యోగి కుటుంబానికి పోలీసులు అండగా నిలవడం అభినందనీయమని జిల్లా ఎస్పీ ఏఆర్ దామోదర్ అన్నారు. మార్కాపురం పోలీస్ స్టేషన్‌లో కానిస్టేబుల్‌గా విధులు నిర్వహిస్తూ వేముల మస్తాన్ గత ఏడాది నవంబర్ 11వ తేదీన వివిధ కారణాల వలన మరణించారు. వారి తల్లి వీరమ్మకి 2009 బ్యాచ్‌కు చెందిన పోలీసులు తమ వంతు సాయంగా సేకరించిన లక్ష రూపాయల నగదును శుక్రవారం జిల్లా పోలీసు కార్యాలయంలో ఎస్పీ చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో 2009 బ్యాచ్ పోలీసులు, అతని కుటుంబ సభ్యులు వేముల శ్రీను పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో ఏఆర్ ఎస్ఐ దుర్మరణం



చీరాల, మేజర్‌న్యూస్: జాతీయ రహదారి 216పై శుక్రవారం ఉదయం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఏఆర్ ఎస్సై మేడిద సంపూర్ణరావు దుర్మరణం చెందారు. చీరాలలో నివాసం ఉంటున్న ఏఆర్ ఎస్ఐ టూ వీలర్ పై బాపట్లలో విధులకు హాజరయ్యేందుకు వెళుతున్న క్రమంలో జాతీయ రహదారిపై ఈపురుపాలెం జంక్షన్ రోడ్ డివైడర్స్ వద్ద ఏపీ 27 ఏవై 4990 షిఫ్ట్ డిజైర్ వాహనం వేగంగా వచ్చి ఢీకొట్టడంతో ఎస్సై మేడిద సంపూర్ణరావు సంఘటనా స్థలంలోనే మరణించారు. సమాచారం తెలిసిన ఈపురుపాలెం ఎస్సై అంబటి చంద్రశేఖర్ సిబ్బందితో సంఘటనా స్థలానికి వెళ్లి ట్రాఫిక్‌ని పునరుద్ధరించారు. ఎస్ఐ మృతదేహాన్ని ఏరియా హాస్పిటల్‌కు తరలించారు. కేసు నమోదు చేసిన ఈపురుపాలెం పోలీసులు విచారణ చేపట్టారు.

## వృద్ధులకు అన్నదానం

మార్టూరు, మేజర్‌న్యూస్: మండలంలోని కోరిగుంట్ల గవర్నమెంట్ హాస్పిటల్ పక్క రోడ్ లోని వెంకయ్య ఆశ్రమంలో మార్టూరు వాస్తవ్యులు గర్నెపూడి భావన్నారాయణ, గాయత్రి (ప్రొప్రైటర్స్ మీనాక్షి మ్యాచింగ్ సెంటర్, శ్రీనివాస టైలరింగ్ సెంటర్, మీనాక్షి హెయిర్ అండ్ బ్యూటీ కేర్ గన్నవరం రోడ్ మార్టూరు) వారి కుమారుడు లక్ష్మి సత్య శివ తేజ, కుమార్తె లక్ష్మి సత్య శివ వైష్ణవిచే వైకుంఠ ఏకాదశి సందర్భంగా ఆశ్రమంలో వృద్ధులకు అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో భాస్కర్,దానయ్య, హుస్సేన్, వెస్లీ, ఆశ్రమ నిర్వాహకుడు తన్నీరు శివ రాజేష్ పాల్గొన్నారు.




## క్విస్ ఫార్మసీ విద్యార్థులకు రోడ్డు భద్రతపై అవగాహన

ఒంగోలు, మేజర్‌న్యూస్: నేషనల్ యూత్ డే సెలబ్రేషన్స్‌లో భాగంగా క్విస్ ఫార్మసీ కళాశాలలోని విద్యార్థులకు రోడ్డు భద్రతపై శుక్రవారం అవగాహనా నిర్వహించారు. కళాశాల ఎన్‌సిసి విభాగం, జిల్లా నెహ్రూ యువకేంద్రం సంయుక్తంగా ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి మార్కాపురం ఆర్టీవో అమీర్ నాయక్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. వాహనాలు నడిపేటప్పుడు విద్యార్థులు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కలిపించారు. రవాణా శాఖ ఇచ్చే ప్రతి సూచనను పటిస్తే రోడ్డు ప్రమాదాల నుంచి తప్పించుకోవచ్చని అన్నారు. ప్రతి ఒక్కరు రోడ్డు భద్రత ప్రమాణాలు పాటిస్తామని ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో క్విస్ ఫార్మసీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కిశోర్ బాబు, నెహ్రూ యువ కేంద్రం డిస్ట్రిక్ ఆఫీసర్ కమల్ షా, డిప్యూటీ ట్రాన్స్ పోర్ట్ కమిషనర్ సుశీల, ఒంగోలు ఆర్టీవో ఆఫీస్ సిబ్బంది, కళాశాల ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ ధనమూర్తి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఆల్ ఇండియా ట్రక్కింగ్‌కు శ్రీ వివేకా విద్యార్థి ఎంపిక



కందుకూరురూరల్, మేజర్ న్యూస్: ఈనెల 16వ తేదీ కొండవీడులో ప్రారంభం కానున్న ఎన్‌సిసి ఆల్ ఇండియా ట్రక్కింగ్ క్యాంపునకు కందుకూరు బిఆర్ ఆక్స్‌ఫర్డ్ విద్యాసంస్థల శ్రీ వివేకా డిగ్రీ కాలేజ్ తరుపున జడ శ్రావ్య ఎంపిక కావడం హర్షనీయమని విద్యా సంస్థల చైర్మన్ ఉన్నం భాస్కర రావు శుక్రవారం తెలియజేశారు. 34ఏ ఆంధ్ర బెటాలియన్ నందు 9 కళాశాల నుండి ఒక్క అమ్మాయి ఎంపిక కాగా అందులో శ్రీ వివేక డిగ్రీ కాలేజీ విద్యార్థి కావడం గర్వ కారణంగా ఉందని కరస్పాండెంట్ బండి వెంకటేశ్వర్లు, డైరెక్టర్స్ జి బాల భాస్కర రావు,బి.నరేంద్ర బాబు,డిగ్రీ కాలేజీ ప్రిన్సిపాల్ అబ్బూరి వెంకటేశ్వర్లు లు ఆ విద్యార్థిను ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో కోచ్ వేణుగోపాలరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేదలకు ఇళ్ల స్థలాలను కేటాయించండి



కందుకూరురూరల్, మేజర్‌న్యూస్: నిరుపేదలకు సొంత ఇంటి కల నెరవేర్చేలా ఇళ్ల స్థలాలను ప్రభుత్వం కేటాయించాలని సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి బూసి సురేష్ బాబు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో సిపిఐ కందుకూరు సమితి ఆధ్వర్యంలో డిప్యూటీ తహసిల్దార్ కు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి పి.మాల కొండయ్య మాట్లాడుతూ ఎన్నికల సమయంలో భాగంగా నిరుపేదలకు పట్టణంలో రెండు సెంట్లు, గ్రామాల్లో మూడు సెంట్లు స్థలాలను కేటాయిస్తానని హామీ ఇచ్చారని దానిని వెంటనే అమలు చేయాలని ఆయన అన్నారు. సిపిఐ నియోజక వర్గ కార్యదర్శి బి.సురేష్ బాబు మాట్లాడుతూ పేదవారి ఇంటి కల నెరవేర్చుటకు సిపిఐ తరపున పోరాటం సాగిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐటియుసి నియోజకవర్గ కార్యదర్శి వై.ఆనంద మోహన్, నాయకులు నత్తా రామారావు, ఉప్పుటూరి మాధవరావు బొల్లోజుల బాల బ్రహ్మాచారి తదితరులు పాల్గొన్నారు.






# అట్టహాసంగా మంత్రి అనగాని జన్మదిన వేడుకలు

## పోటెత్తిన ప్రజానీకంతో పట్టణంలో పండుగ వాతావరణం





రేపల్లే, మేజర్‌న్యూస్: రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ జన్మదిన వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. వేలాది మంది కార్యకర్తలు, అభిమానులు, ప్రజల ఆశీర్వచనాల నడుమ మంత్రి జన్మదిన వేడుకలు అట్టహాసంగా జరిగాయి. కూటమి నేతలు, అధికారులు, కార్యకర్తలు, ప్రజలు స్వచ్ఛందంగా జన్మదిన వేడుకల్లో పాల్గొని మంత్రికి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. రాష్ట్ర హెూం శాఖ మంత్రి వంగలపూడి అనిత, వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెన్నాయుడు, విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్, బాపట్ల ఎంపి తెన్నేటి కృష్ణప్రసాద్, కలెక్టర్ వెంకటమురళి, పర్చూరు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు, బాపట్ల ఎమ్మెల్యే నరేంద్రవర్మ, వేమూరు ఎమ్మెల్యే నక్కా ఆనంద్ బాబు, కొమ్మారెడ్డి పట్టాభిరాం, అభిమానులు నియోజకవర్గ నాయకులు, కార్యకర్తలు, అధికారులు శుభాకాంక్షలు తెలిపారు.

**పోటెత్తిన ప్రజానీకం**

కిక్కిరిసిన జనం.. ఎటుచూసినా అనగాని అభిమానులతో పట్టణంలో పండుగ వాతావరణం నెలకొంది. మంత్రికి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపేందుకు రాష్ట్రవ్యాప్తంగా వివిధ ప్రాంతాలకు చెందిన నాయకులు, అధికారులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున వచ్చిన అశేష ప్రజానీకంతో పట్టణం జనసంద్రంగా మారింది. ఈ సందర్భంగా మంత్రి అనగాని సత్యపసాద్ మాట్లాడుతూ నియోజకవర్గ ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా పనిచేసి ప్రజాజీవితంలో సరికొత్త అద్యాయానికి శ్రీకారం చుడతానని అన్నారు. వేలాదిగా తరలివచ్చిన కార్యకర్తల ఆశలకు అనుగుణంగా నియోజకవర్గ అభివృద్ధికి కట్టుబడి ఉన్నారని చెప్పారు. ఈ మేరకు నియోజకవర్గం నుంచి భారీగా తరలివచ్చిన కూటమి నేతలకు, ప్రజలు, కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం కేకును కత్తిరించి స్వీట్లు పంపిణీ చేశారు. శుభాకాంక్షలు చెప్పేందుకు వేలాదిగా తరలివచ్చిన అశేష ప్రజానీకానికి పసందైన వంటకాలతో విందు భోజనాలు ఏర్పాటు చేశారు.

# తెదేపా హయాంలోనే కొత్తపట్నం అభివృద్ధి

## సెంట్రల్ లైటింగ్‌తో బీచ్ వరకు డబుల్ రోడ్డు

## ఇంటింటి సర్వేలో 5119 సమస్యలు గుర్తించాం, పరిష్కారానికి చర్యలు

## మండల పరిషత్ సర్వసభ్య సమావేశంలో ఎమ్మెల్యే దామచర్ల





కొత్తపట్నం, మేజర్‌న్యూస్: తెలుగుదేశం హయాంలోనే మండలాన్ని అభివృద్ధి చేయడం జరిగిందని ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్ అన్నారు. శుక్రవారం మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన సర్వసభ్య సమావేశానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. మండల పరిషత్ అధ్యక్షులు లంకపోతు అంజిరెడ్డి అధ్యక్షతన సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దామచర్ల మాట్లాడుతూ 2014 టు 19 టిడిపి ప్రభుత్వ హయాంలో రోడ్లు, బ్రిడ్జిలు నిర్మించి మండలంలో మార్పు తీసుకురావడం బకింగ్ హామ్ కెనాల్ బ్రిడ్జి కూడా 60 శాతం పనులు పూర్తి చేసామన్నారు. కొత్తపట్నంలో ఐదు సంవత్సరాల వైసిపి హయాంలో సబ్‌స్టేషన్ నిర్మాణం పూర్తి కాలేదని, తన హయాంలో 11 సబ్ స్టేషన్లు నిర్మించామని గుర్తుచేశారు. సచివాలయ సిబ్బందిచే ఇంటింటి సర్వే నిర్వహించి 5119 సమస్యలు గుర్తించామన్నారు. దీనిలో ప్రధానంగా 608 మంది పెన్షన్లకు, 227 ల్యాండ్ రెవెన్యూ సమస్యలు 577 మంది నివేశన స్థలం ఉండి ఇల్లు కట్టుకోవడానికి, 16,008 మందికి ఇంటి నివేషణ స్థలాలు లేవని, 229 మందికి మెడికల్ సమస్యలు ఉన్నట్లు తెలిపారు. దీనిలో పల్లెపాలెంలో కేవలం 1300 మందికి పట్టాలు,706 మందికి రేషన్ కార్డులు అవసరమన్నారు. 7:30 కోట్లతో సిసి రోడ్లు మంజూరు నాలుగు కోట్లతో మోటుమాల నుండి గుండమాల వరకు రోడ్డు, 390 కోట్లతో హార్బర్‌కు 2016లోనే మంజూరు చేశామని, సర్వే చేయడం ఆలస్యం కావడంతో ఈలోగా ప్రభుత్వం మారింది అన్న విషయాన్ని గుర్తు చేశారు వైసీపీ ప్రభుత్వ హయాంలో హార్బర్ నిర్మించలేకపోవడం సిగ్గుచేటు అన్నారు. 78 లక్షల రూపాయలతో ఈతముక్కల గుండమాల గ్రామంలో పర్యాటక రంగాన్ని అభివృద్ధి చేస్తున్నామన్నారు. 15వ ఆర్థిక సంఘం నిధులతో సంక్రాంతిని పురస్కరించుకుని అన్ని పంచాయతీలలో జంగిల్ క్లియర్ కాలువలు తీయడం లైటింగ్ వేయడం ప్యాగింగ్ వంటి పారిశుద్ధ్య పనులు చేపట్టాలని ఆదేశించామని ఆ దిశగా పనులు జరుగుతున్నాయన్నారు. హై స్కూల్‌లో కావలసిన పనులు గుర్తించి జాబితా నందు చేయాలని ఎంఈఓ పద్మావతిని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో జడ్పిటిసి సైకం శారద ఎంపీడీవో శ్రీకృష్ణ మండల స్థాయి అధికారులు టిడిపి నాయకులు సర్పంచులు ఎంపీటీసీలు పాల్గొన్నారు.



ముక్కోటి ఏకాదశి సందర్భంగా శుక్రవారం ఉదయం తిరుమలలోని అఖిలాండకోటి బ్రహ్మాండ నాయకుడు కలియుగ దైవం శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని ఉత్తరద్వార దర్శనం చేసుకున్న ఒంగోలు పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసులురెడ్డి, నరసరావుపేట పార్లమెంట్ సభ్యులు లావు శ్రీకృష్ణదేవరాయలు, ఏపి మారిటైం బోర్డు చైర్మన్ దామచర్ల సత్య



వైకుంఠ ఏకాదశి పండుగ సందర్భంగా హైదరాబాద్ ఫిలింనగర్ శ్రీ వేంకటేశ్వర స్వామి దేవస్థానంలో ఉత్తర ద్వారం ద్వారా స్వామి వారి దర్శనం చేసుకున్న శిద్దా సుధీర్‌కుమార్





# శ్రీగిరిలో ఘనంగా ముక్కోటి ఏకాదశి

## -స్వామి దర్శనంతో భక్తుల పులకరింత

## - వేకువజాము నుంచే బారులుతీరిన భక్తులు

ఒంగోలు, మేజర్‌న్యూస్ : శుక్రవారం ముక్కోటి పర్వ దినాన్ని పురస్కరించుకుని పెద్ద సంఖ్యలో భక్తులు తెల్లవారు జామునుండే ఒంగోలులోని కుర్తాళం శ్రీ సిద్ధేశ్వరీ పీఠ పాలిత శ్రీగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని దర్శించుకునేందుకు క్యూ లైన్లలో బారులు తీరారు. భక్తుల రద్దీని ముందే ఊహించి శీఘ్ర దర్శనం పేరిట రెండు రోజుల ముందుగానే ఆలయ నిర్వాహకులు టోకెన్లు జారీ చేయడంతో భక్తులు సులభముగా శ్రీవారిని దర్శించుకున్నారు. గరుడ వాహనంపై ఉభయ దేవేరులతో శ్రీ వేంకటేశ్వర స్వామి ఉత్తర ద్వారంలో దర్శనమివ్వడంతో భక్తులు పులకరించి పోయారు. శ్రీగిరి ఆలయ నిర్వాహకులు భక్తులకు శ్రీవారి తీర్థ ప్రసాదాలను అందజేశారు. 20 వేలమంది భక్తులు శ్రీ వెంకటేశ్వర స్వామి వారిని దర్శించుకున్నట్లు అంచనా. శ్రీ గిరి శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానం ధర్మకర్తల మండలి చైర్‌పర్సన్ ఆలూరు ఝాన్సీ రాణి, కార్య నిర్వహణ ధర్మకర్త సివి రామకృష్ణారావు, ధర్మకర్తలు ఆలూరు వెంకటేశ్వరరావు, ఆలూరు లక్ష్మి కుమారిలతో పాటు ఆలూరు జై శంకర్, వేద పండితులు, సిబ్బంది పర్యవేక్షించారు.

## సర్పంచ్ కుటుంబానికి అండగా నిలుస్తాం: గొట్టిపాటి లక్ష్మి



తాళ్లూరు, మేజర్‌న్యూస్: మండలంలోని తూర్పు గంగవరం గ్రామ సర్పంచ్ చాట్ల నాగమణి భర్త రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన విషయం తెలుసుకున్న దర్శి నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి గొట్టిపాటి లక్ష్మి తెలుగుదేశం పార్టీ నాయకులు కడియాల లలిత సాగర్, దర్శి నగర పంచాయతీ చైర్మన్ నారపుశెట్టి పిచ్చయ్య, చాట్ల సుధాకర్ పార్థివ దేహానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సర్పంచ్ చాట్ల నాగమణి కుటుంబాన్ని ఆదుకుంటా మని పార్టీ పరంగా అన్ని విధాలుగా వారికి సహాయ సహ కారాలు అందిస్తామని పార్టీ కోసం తూర్పు గంగవరంలో సర్పంచి భర్త సుధాకర్ అన్ని విధాల కృషి చేశాడని వారి కుటుంబాన్ని పార్టీ విడిచిపెట్టబోదని ఆమె అన్నారు. కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షుడు కే రామ లక్ష్మయ్య పార్టీ అధ్యక్షులు ఓబుల్ రెడ్డి, ఎంపీపీ తాటికొ ండ శ్రీనివాసరావు, పార్లమెంట్ కార్యవర్గ సభ్యులు శాగం కొండారెడ్డి, వల్లప్పనేని సుబ్బయ్య, గోపిరెడ్డి వెంకటేశ్వర్ రెడ్డి, పీన్నిక రమేష్, రాచకొండ వెంకట రావు, సమర, జాస్తి గిరికృష్ణ, చాట్ల డాని, సాయి, సురేష్ నివాళులర్పించారు.

## కత్తెర పురుగు పట్ల రైతులు అప్రమత్తంగా ఉండాలి



అద్దంకి, మేజర్‌న్యూస్: మొక్కజొన్న లో కత్తెర పురుగు పట్ల రైతులు అప్రమత్తం గా ఉండాలని కృషి విజ్ఞాన కేంద్రం, దర్శి ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ జి.రమేష్ బాబు అన్నారు. మండలంలోని చిన కొత్తపల్లి, కొత్తరెడ్డి పాలెం, సింగరకొండ పాలెం గ్రామాల్లో మొక్కజొన్న పంటను శు క్రవారం పరిశీలించారు. కత్తెర పురుగు గుర్తించి దాని నివారణ కొరకు క్లోరోపైరీఫాస్ 50శాతం ఈ సీ 500 ఎంఎల్ ఎకరాకు లేదా న్యూవలరాన్ 10శాతం ఈ సీ ఎకరాకు 100 ఎంఎల్, మొవ్వు లో పడేటట్లు పిచికారీ చేయాలన్నారు. లేత మొక్కజొన్న లో భాస్వరం లోపం కనిపిస్తున్నదని దాని నివారణకు 19.19.19 1 కేజీ ప్యాకెట్స్ ఎకరాకు పిచికారీ చేసుకోవాలని సూచించారు. భాస్వరం లోపం ఉన్న మొక్కలు, ఆకులు వంకాయ రంగులో కనిపిస్తాయని, చలి వాతావరణం ఉన్నప్పుడు లోపం కనిపిస్తున్నదని తెలిపారు. కార్యక్రమం లో డి.ఆర్.సీ వ్యవసాయ సహాయ సంచాలకులు రత్న కుమారి, బాపట్ల శాస్త్రవేత్త ఉష, అద్దంకి సహాయ వ్యవసాయ సంచాలకులు కె ధనరాజ్, మండల వ్యవసాయాధికారి కొర్రపాటి వెంకటకృష్ణ పాల్గొన్నారు.

## వి.డి.వి.కే శిక్షణ



పెద్ద దోర్నాల, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని పెద్ద దోర్నాలలో ఐ.టీ.డీ.ఏ వెలుగు ఆధ్వర్యంలో జరుగుతున్న వి.డి.వి.కే శిక్షణ కార్యక్రమంకు ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి కె.వి.శివప్రసాద్ పాల్గొనడం జరిగినది. ఈ కార్యక్రమంలో భాగంగా ఐటీడీ ఏప్రాజెక్ట్ అధికారి కె.వి.శివప్రసాద్ మాట్లాడుతూ చెంచు ప్రజలు ఈ వీడి వీకేల ద్వారా అటవీ ఉత్పత్తులు నన్నారి పాలగడ్డలు సేకరించి వాటిని షరబతు తయారుచేసి వాటిని మార్కెటింగ్ చేసుకోవడం వలన ఆర్థికంగా బలోపేతం అవుతారని ఐటీడీఏ పిఓ చెంచులకు అవగాహన కల్పించడం జరిగినది. ఈ కార్యక్రమంలో ఐకెపిఏపీడీ కేజీ నాయక్, కమిటీ కోఆర్డినే టర్ కొండేపోగు మోహన్ రావు పాల్గొనడం జరిగినది.

# పాడి పంటలు మన సంస్కృతికి పునాదులు



పామూరు, మేజర్‌న్యూస్: పాడి పంటలు మన సంస్కృతికి పునాదులని వాటిని కాపాడుకునేందుకు టిడిపి ప్రభుత్వం ప్రవేశపెట్టిన గోకులం షెడ్ల పథకం మన సంస్కృతికి పునాదులని తెలుగుదేశం పార్టీ పామూరు మండల అధ్యక్షులు పువ్వాడి వెంకటేశ్వర్లు, లక్ష్మీ నరసాపురం ఎంపీటీసీ సభ్యులు బొల్లా నరసింహారావు, టిడిపి యువ నాయకులు యారవ శ్రీనివాసులు అన్నారు. మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద ప్రభుత్వం ఏర్పాటు చేసిన గోకులం షెడ్డును శు క్రవారం మండలంలోని వగ్గంపల్లి గ్రామంలో టిడిపి యువ నాయకులు, సూర్య రిపోర్టర్ ఉప్పుగండ్ల రమేష్ నిర్మించిన గోకులాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా పాడి పరిశ్రమ అభివృద్ధికి ప్రభుత్వం అనేక చర్యలు చేపట్టిందన్నారు. పాల ఉత్పత్తిని పెంపొందించడంలో భాగంగానే గోకులం షెడ్లను మంజూరు చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి విభిన్న ప్రతిభావంతుల రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అడుసుమల్లి ప్రభాకర్ చౌదరి, సర్పంచ్ దేవన బోయిన సుబ్బయ్య, మార్నేని రామకృష్ణ, గొడుగులూరి కిరణ్, దయ్యుండే శివశంకర్, దేవరపు మాల్యాద్రి, డేగ నాగరాజు, రావి నాగార్జున చౌదరి, చల్లా కిషోర్, బైరెడ్డి నాగిరెడ్డి, పిడుగు శ్రీను, చల్లా రత్తయ్య, ఉపాధి హామీ పథకం ఏపీఓ మాల్యాద్రి, టెక్నికల్ అసిస్టెంట్ పి.దివ్య వాణి, జి.రవి, ఎం.శ్రీనివాసులు, తేజ రెడ్డి, బద్దిపూడి యాకోబు, సచివాలయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# కోడి కూయక ముందే పారిశుధ్యంపై పరిశీలన



బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: బాపట్ల పురపాలక సంఘ పరిధిలో శుక్రవారం తెల్లవారుజాము నుండే మునిసిపల్ కమిషనర్ జి.రఘునాథరెడ్డి సిబ్బందితో కలిసి పర్యటిం చారు.ముక్కోటి ఏకాదశి పర్వదినం సందర్భంగా శ్రీ క్షీర భావన్నారాయణ స్వామి దేవస్థానం వద్ద పారిశుధ్యాన్ని పరిశీలించి వచ్చే భక్తులకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా చూడాలని సిబ్బందికి సూచించారు. అనంతరం రైతు బజార్ ను పరిశీలించారు. దేవుని మాన్యం వద్ద నూతనంగా గృహాల నిర్మించుకున్న యజమానులు త్రాగునీటి సరఫరా అందడం లేదని కమిషనర్ వారికి తెలియజేశారు,పైప్ లైన్ ఇంటర్ కనెక్షన్ చేసి త్వరలోనే నీటి సరఫరా చేస్తామని కమిషనర్ వారికి హామీ ఇచ్చారు.తదుపరి సూర్యలంక రోడ్డులోని అన్న క్యాంటీన్ పరిశీలించి ప్రజలను ఆహార నాణ్యత, శుభ్రత,త్రా గునీరు గురించి వివరాల అడిగి తెలుసుకున్నారు, ఆయన వెంట అసిస్టెంట్ ఇంజనీర్ జి.ప్రసాద్, రెవిన్యూ అధి కారి అబ్దుల్ జబ్బార్,శానిటరీ ఇన్స్పెక్టర్ డి.శ్రీనివాసరావు ఉన్నారు.

# మున్సిపాలిటీలో మౌలిక వసతుల కల్పనకు కృషి



కనిగిరి, మేజర్‌న్యూస్: మున్సిపాలిటీలోని 11వవార్డు కాశిరెడ్డి నగర్ కాలనీ యానాదులు నివాస ప్రాంతాల్లో చైర్మన్ షేక్ అబ్దుల్ గఫూర్ శనివారం పర్యటించి అక్కడి ప్రజలతో మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. విద్యుత్ స్తంభాలు, కొత్త విద్యుత్ దీపాలు, మంచినీటి సౌకర్యం, పూర్తిస్థాయిలో అందిస్తున్నామని తెలిపారు. కొన్ని ప్రాంతాల్లో చెట్లు పెరిగి విష పురుగులు వస్తున్నాయని ఫిర్యాదు చేయగా వెంటనే చెట్లను తొలగించి, దగ్గరలో ఉన్న స్మశాన వాటిక ప్రాంతంలో కూడా చెట్లను తొలగించి శుభ్రం చేయాలని అధికారులను ఆదేశించారు. అలాగే వారి నివేశ స్థలాల వద్ద ఉన్న చెట్లను కూడా తొలగించి రోడ్డు మరమ్మత్తుల పనిగా మట్టి తోలించి గుంతలు పూడ్చే విధంగా పనులు చేపట్టే విధంగా చేయాలని చైర్మన్ సూచిం చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఏఈ కోటేశ్వరరావు, వార్డు అడ్మిన్ సునీల్ కుమార్, ఎమినిటీ కార్యదర్శి షంషీర్, పారిశుధ్య మేస్త్రి రత్తయ్య, స్థానికులు పాల్గొన్నారు.

# నివేశన స్థలాల హామీ అమలు పరచాలి: జల్లి విల్సన్



బాపట్ల, మేజర్‌న్యూస్: కూటమి ప్రభుత్వం పేద ప్రజలకు ఇచ్చిన హామీని వెంటనే అమలు జరపాలని సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మాజీ ఎమ్మెల్సీ జల్లి విల్సన్ డిమాండ్ చేశారు.భారత కమ్యూనిస్టు పార్టీ, ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం (బికేఎంయు) రాష్ట్ర సమితి పిలుపులో భాగంగా తహసిల్దార్ కార్యాలయాల్లో పేదల నుంచి సేకరించిన అర్జీలను అధికారులకు ఇచ్చే కార్యక్రమంలో బాపట్ల తహసిల్దార్ కార్యాలయం వద్ద సిపిఐ జిల్లా సమితి, బి కే యం యు ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మాజీ ఎమ్మెల్సీ జల్లి విల్సన్ మాట్లాడుతూ రాష్ట్రంలోని పేదలకు కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు పట్టణంలో 2 సెంట్లు, గ్రామాల్లో 3 సెంట్లు ఇంటి స్థలంతో పాటు ఇంటి నిర్మాణా నికి 5 లక్షలు మంజూరు చేయాలని అన్నారు. ఈ కార్యక్ర మంలో సిపిఐ జిల్లా పట్టణ కార్యదర్శి మామిడి బత్తుల అశోక్, సిపిఐ సీనియర్ నాయకులు ముత్తిరెడ్డి నాగేశ్వ రరావు, ముత్తిరెడ్డి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# పండుగ ముసుగులో జూదం కోడిపందేలు ఆడొద్దు: ఎస్పీ



బాపట్ల, మేజర్‌న్యూస్: కోడిపందేలు, పేకాట, మట్కా నిర్వాహకుల పై కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా ఎస్పీ తుషార్ డూడి హెచ్చరించారు. శుక్రవారం జిల్లా ఎస్పీ స్థానిక పోలీస్ ప్రధాన కార్యాలయం నుండి సంక్రాంతి సెలవుల దృష్ట్యా దొంగతనాలు, కోడిపందేలు, పేకాట, ఇతర జూద క్రీడలను కట్టడి చేసేందుకు జిల్లా ప్రజలకు పలు సూచనలు చేస్తూ పత్రిక ప్రకటన విడుదల చేశారు.జిల్లాలో శాంతిభద్రతల పరిరక్షణకు ముఖ్య ప్రాధాన్యత ఇస్తున్నామని ఎస్పీ తెలిపారు. సంఘ వ్యతిరేక కార్యకలాపాలైన కోడిపందేలు, జూదం, మట్కా వంటి వాటి వలన అనేక మంది సులభంగా వచ్చే అధిక డబ్బులకు ఆశపడి పందే లు కాసి వారి ధనాన్ని నష్టపోతు న్నార న్నారు. కనుక జిల్లాలో కోడిపం దేలు, జూదం నిర్వహించ కుండా పటిష్ట చర్యలు తీసుకుం టున్నామన్నారు. జిల్లాలో శాంతి భద్రతల పరిరక్షణలో పోలీస్ శాఖకు ప్రజల సహకారం తోడైతే మెరుగైన సేవలను అందించగలుగుతామని ఎస్పీ తెలిపారు.

## అడ్డవాగు పక్కన గుర్తుతెలియని యువకుని మృతదేహం



త్రిపురాంతకం, మేజర్‌న్యూస్: మండల కేంద్రమైన త్రిపురాంతకంలోని అడ్డ వాగు సమీపంలో గల సత్సంగమం పక్కనే గల వాగులో గుర్తుతెలియని యువకుని మృతదేహం కనిపించింది. ఈ సమాచారం అందిన వెంటనే స్థానిక త్రిపురాంతకం పోలీస్ సర్కిల్ ఇన్స్పెక్టర్ జి.హసన్, ఎస్ఐ శివబసవరాజ్, సిబ్బందితో వెళ్లి సీఐ మృతదేహం పరిసరాల్లో పరిశీలించారు. ఈ మృతదేహం ఏ ప్రాంత యువకుడు అనే విషయాన్ని పరిశీలిస్తున్నారు.

## వైద్య ఖర్చులకు సహాయం చేసిన ఫ్రెండ్స్ సభ్యులు



బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: బాపట్ల పట్టణం ఇస్లాం పేటకు చెందిన పాల్వా యి డేవిడ్ కార్మికుడిగా పని చేస్తూ ప్రమాదానికి గురై చికిత్స పొందుతున్న బాధితులకు ఆదర్శ ఫ్రెండ్స్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో ఆర్థిక సహాయాన్ని శుక్రవా రం అందజేశారు. వేజండ్ల శ్రీనివాస రావు, బత్తుల యజ్ఞ సురేష్, బంద్రెడ్డి గోపి, జోగి సువర్ణ రాజు, బండి శ్రీనివా సరావు, టెంటూ శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## నియోజిన్ అగ్రి ఇన్ ఫుడ్స్ డైరీ ఆవిష్కరణ



హనుమంతునిపాడు, మేజర్‌న్యూస్: స్థానిక నియోజిన్ అగ్రీ ఇన్ పుట్స్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ ఎండీ పల్లాల నారపరె డ్డి అందజేసిన డైరీలను మండల తెలు గుదేశంపార్టీ అధ్యక్షులు సానికొమ్ము తిరుపతిరెడ్డి, గాయంవారిపల్లి, హనుమ ంతునిపాడు, వివిధ గ్రామంలలో డైరీలు ఆవిష్కరించి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం నాయకులు గాయం రామిరెడ్డి, మురహరి నరసయ్య, చీకటి వెంకటసుబ్బయ్య, గాయం తిరుపాల్ రెడ్డి, రమణారెడ్డి, నాగూర్, గంగాధర్, పోలయ్య తదితరులు పాల్గొన్నారు.

## ద్విచక్రవాహనం అదుపుతప్పి విద్యార్థులకు గాయాలు





బాపట్ల టౌన్, మేజర్ న్యూస్: బాపట్ల పట్టణం జమ్ము లపాలెం ఫ్లైఓవర్ పై ద్విచక్ర వాహనంపై వస్తున్న పాఠశాల విద్యార్థులు బండి అదుపు తప్పి స్కిడ్ అయ్యి గాయాలైన సంఘటన ఉదయం చోటుచేసుకుంది. ప్రభుత్వ పాఠశాల పదవ తరగతి విద్యార్థులు సెలవు కావడంతో స్నేహితుడు వద్దకు వెళ్లి వస్తున్న క్రమంలో అదుపుతప్పి డివైడర్ పై పడ్డారు ద్విచక్ర వాహనం నడుపుతున్న షేక్ ఆరిఫ్ అహ్మద్ కు వీపి భాగాన చేతులకి కాళ్ళకి దోక్కున్న గాయాలు అయ్యాయి. షేక్ షరీఫ్ కు తల వెనుక భాగం గాయమైంది మరికొన్ని చోట్ల చిన్న గాయాలు అయ్యాయి. ఇరువురిని 108 ద్వారా ఏరియా వైద్యశాలకు తరలించారు వారికి ఏరియా వైద్యశాల సూపరింటెంట్ సిద్ధార్థ్ ఆధ్వర్యంలో డాక్టర్ భరత్ మెరుగైన వైద్యం అందిస్తున్నారు. రక్త పరీక్షలకు స్కానింగ్ లకు సిఫార్సు చేశారు వైద్యులు. వైద్య పరీక్షల అనంతరం తలకు గాయమైన విద్యార్థికి అవసరమైతే మెరుగైన వైద్యం కోసం గుంటూరు సర్వజన ఆసుపత్రికి సిఫార్సు చేస్తామని తెలిపారు.

## ముక్కోటి ఏకాదశి పూజల్లో కదిరి కుటుంబ సభ్యులు



సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: ముక్కోటి ఏకాదశి పర్వదినం సందర్భంగా శుక్రవారం నెల్లూరుజిల్లా వరికుంటపాడు సమీపంలో వెలసిన గోదాదేవి పద్మావతి సమేత శ్రీవెంకటేశ్వరస్వామి దేవస్థానంలో కనిగిరి మాజీ శాసనసభ్యులు కదిరిబాబురావు కుటుంబసభ్యులు ప్రత్యేక పూజలు చేశారు. ఈసందర్భంగా ఉత్తర ద్వారదర్శనం గుండా స్వామివారిని దర్శనం చేసుకుని పూజలు చేసి తీర్థప్రసాదాలు స్వీకరించారు. అనంతరం దేవస్థానం అర్చకులు కదిరి కుటుంబసభ్యులను దేవస్థానం పట్టువస్త్రాలతో సత్కరించి ఆశీర్వదించారు. స్వామివారిని దర్శించుకున్నవారిలో కదిరిబాబురావు విద్యాసంస్థల చైర్మన్ కె.వి.ప్రకాశరావు, సెక్రటరీ, కరస్పాండెంట్ కదిరి పార్థసారధి, కదిరి శ్రీదేవి, కదిరి రాణి, కదిరి కుసుమ, కదిరి వసంత, కదిరి వేదశ్రీ, కదిరి భువనేష్, కె.వి.నరసయ్య లక్ష్మమ్మ ప్లస్ కళాశాల చైర్మన్ ఇరగని చలపతిరావు, దేవస్థానం స్థాపకులు సూర్యనారాయణ, పి.తిరపతయ్య, గుత్తి రాజా పలువురు స్థానికులు పాల్గొన్నారు.

## విద్యుత్ విజిలెన్స్ దాడులు



పామూరు, మేజర్‌న్యూస్: విద్యుత్ విజిలెన్స్ అధికారులు మండలంలో ఆకస్మికంగా దాడులు చేశారు. శుక్రవారం మండలంలోని పలు గ్రామాలలో విజిలెన్స్ ఇఈ హైమావతి, విద్యుత్ శాఖ ఇఈ ఎం. వీరయ్య ఆధ్వర్యంలో 23 బృందాలుగా సిబ్బంది ఏర్పడి మండల పరిధిలోని పలు గ్రామాలలో 720 విద్యుత్ సర్వీసులు, మీటర్లను క్షుణ్ణంగా పరిశీలించారు. కేటాయించిన కేటగిరీ కంటే అదనంగా విద్యుత్తు వినియోగిస్తున్న వారిని గుర్తించి మాల్ ప్రాక్టీస్ కేసులు, విద్యుత్ చౌర్యం కింద కేసులు నమోదు చేశారు. ఈ కార్యక్రమంలో ఈఈ ఉమాకాంత్, డిఇ కృష్ణారెడ్డి, ఏఈ జిలాని, లైఫ్ ఇన్స్పెక్టర్ లతీఫ్, సిబ్బంది పాల్గొన్నారు.

## నూతన కార్యనిర్వహణాధికారిణిగా రజనీకుమారి



త్రిపురాంతకం, మేజర్‌న్యూస్: మండలంలో స్వయంభూగా వెలసిన శ్రీమత్ బాలా త్రిపుర సుందరి దేవి పార్వతీ సమేత త్రిపురాంతకేశ్వర స్వామి వారి ఉభయ దేవాలయాల కార్యనిర్వ హణాధికారిణిగా రజిని కుమారి బాధ్యతలు చేపట్టారు. ఇక్కడ పనిచేయుచున్న కార్యనిర్వహణాధికారి ఈదుల చెన్నకేశవరెడ్డిని వెలుగొండ వెంకటేశ్వర స్వామి దేవస్థానం గ్రూప్ బదిలీ అయ్యారు.

## ప్రజారోగ్యానికి ప్రభుత్వం పెద్దపీట



దర్శి, మేజర్‌న్యూస్: రాష్ట్రంలోని ప్రజలు ఆరోగ్యానికి టిడిపి ప్రభుత్వం పెద్ద పీట వేస్తుందని, ఆరోగ్యశ్రీ ద్వారా 25 లక్షల రూపాయలు వరకు వైద్య సేవలు పొందవచ్చునని దర్శి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ అన్నారు. శుక్రవారం దర్శిలోని డాక్టర్ లక్ష్మీ నివాసం వద్ద 9,52,003 రూపా యలు ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులు ఆమె పంపిణీ చేశారు. దుగ్గంపూడి బాలరాంబాబు రూ.1,76, 523లు, తానంచింతల సమరాజ్యం రూ1,20,980లు, నారపుశెట్టి శ్రీనివాసులు రూ.4,79,500లు, మామిడి శ్రావణి రూ.1,10,000లు, ఇజ్జగిరి తిరుపతమ్మ రూ.65వేలు, మొత్తం రూ9,52,00 3ల చెక్కులును డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి పంపిణి చేశారు.

# ఘనంగా రీసర్వే గ్రామ సభ, అవగాహన ర్యాలీ




కురిచేడు, మేజర్‌న్యూస్: మండలంలోని పేరు బొట్లపాలెం గ్రామం నందు భూ సర్వే గ్రామసభ అవగాహన ర్యాలీ కార్యక్రమం శుక్రవారం స్థానిక ఎమ్మార్వో రజిని కుమారి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మార్వో రజిని కుమార్ మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా ఈనెల 20వ తేదీన భూ సర్వే గ్రామసభలు నిర్వహించి గ్రామంలో ఉన్న భూ సర్వే నెంబర్లను గుర్తించి ప్రభుత్వ ప్రైవేటు ఆస్తులకు సంబంధించిన రికార్డ్స్‌ను తయారు చేయటం రైతులకు సంబంధించిన భూ సర్వేను తిరిగి రీ సర్వే చేయడం జరుగుతుందని నందుకు సంబంధించిన రైతులు ఈ అవకాశాన్ని ఉపయోగించుకోవాలని తెలిపారు. వంద సంవత్సరాల క్రితం తయారు చేసిన భూమి రికార్డ్స్‌ని రీసర్వే చేయడం వల్ల పొలాల గట్ల కాడ పొలాల కొలతల్లో కొనుగోలు అమ్మకాల్లో ఏర్పడిన తప్పులు సవరించొచ్చని కొత్తగా రీసర్వే చేయడం ద్వారా అన్ని రకాల సమస్యలు పోతాయని సర్వే చేసే రోజున ఖచ్చితంగా సంబంధిత యజమానులకు తెలియపరుస్తామని అందుబాటులో ఉన్న వారు ఖచ్చితంగా హాజరుకావాలని లేనివారు సూచించిన వ్యక్తులు హాజరుకావాలని ఈ సందర్భంగా ఆమె గ్రామ ప్రజలకు తెలియచేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో రజిని కుమార్‌తో పాటు వీఆర్వో వేమా సరోజిని, సర్వేయర్ గోపి, రెవిన్యూ సిబ్బంది ఉన్నారు.

# విద్యుత్ కార్మికుల సమస్యల పరిష్కారానికి కృషి



కనిగిరి, మేజర్‌న్యూస్: ఆంధ్రప్రదేశ్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్ 1104 కనిగిరి ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ కార్యాలయంలో కనిగిరి డివిజన్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఏ.వీరయ్య చేతుల మీదగా 1104 యూనియన్ డైరీ, వాల్ క్యాలెండర్ ఆవిష్కరించారు.1104 యూనియన్ జిల్లా అధ్యక్షులు సిహెచ్ హరికృష్ణ, కనిగిరి డివిజన్ కార్యవర్గ సభ్యులు కలిసి కార్మికుల సమస్యలపై వినతిపత్రం అందజేశారు సంవత్సర కాలంగా ఆగి ఉన్న కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని, జూనియర్ లైన్‌మెన్ గ్రేడ్ -2 లకు వార్షిక ఇంక్రిమెంట్స్, ఎన్క్యాష్మెంట్ ఇప్పించాలన్నారు. విధి నిర్వహణలో భాగంగా విద్యుత్ ప్రమాదాలలో మరణించిన వారి ఉద్యోగుల కుటుంబాలకు యాజమాన్యం చెల్లించాల్సిన వర్క్ మెన్ కాంపెన్సేషన్ వెంటనే చెల్లించాలని, విద్యుత్ ప్రమాదాల నివారించటానికి విద్యుత్ ఉద్యోగులకు భద్రత పరికరాలను విద్యుత్ ఉద్యోగులకు అందచేయాలని వినతి పత్రంలో పేర్కొన్నారు. విద్యుత్ సంస్థ చాలా నష్టాల్లో ఉన్నదని విద్యుత్ కార్మికులందరూ కష్టపడి వినియోగదారునికి సేవ చేసి విద్యుత్ సంస్థను లాభాల బాటలో పయనించే విధంగా పనిచేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కనిగిరి డివిజన్ అధ్యక్షులు ఎల్ఎస్ఎస్ అనిల్ కుమార్, పి.మల్లయ్య, జి.క్రిష్ణ కుమార్, జి.రమేష్, డి.శ్రీనివాసులు, అబ్దుల్ కరీం, వెంకటరత్నం, నాగార్జున, శ్రావణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# వెలుగొండ ప్రాజెక్టు సత్వరమే పూర్తి చెయ్యాలి



కనిగిరి, మేజర్‌న్యూస్: వెలుగొండ ప్రాజెక్టు సాధన ఐక్యవేదిక ఆధ్వర్యంలో కనిగిరి యుటీయాఫ్ కార్యాలయంలో వి.మాలకొండారెడ్డి అధ్యక్షతన శుక్రవారం సమావేశం జరిగింది. ముఖ్య అతిథిగా హాజరైన ఉదయగిరి ప్రాంత కన్వీనర్ డాక్టర్ శ్యాంప్రసాద్ మాట్లాడుతూ 1996లో ప్రాజెక్టుకు శంఖుస్థాపన చేసి నేటికీ 28సం.లు పూర్తైన నేటికీ జనం ఎదురు చూపులే మిగిలాయని అన్నారు. మొదట్లో 980 కోట్ల ప్రాజెక్టు అంచనాలతో ప్రారంభమై నేటికీ 10,000 కోట్లకు పెరిగిందని తెలిపారు. ఇప్పటికే 6,062 కోట్లు ఖర్చుపెట్టారని ఇంకా 3,595 కోట్లు ఖర్చుపెడితే గాని ప్రాజెక్టు పూర్తి కాదని నిపుణులు చెబుతున్నారని అన్నారు. మీగడ వేంకటేశ్వర రెడ్డి మాట్లాడుతూ తాత్కాలిక బడ్జెట్ లో 395 కోట్లు నిధులు కేటాయించి 2 సం.లలో ప్రాజెక్టు పూర్తి అవుతుందని మంత్రి నిమ్మల రామానాయుడు ప్రకటించడం హాస్యాస్పదం అన్నారు. కడప జిల్లా కన్వీనర్ బి.నారాయణరెడ్డి మాట్లాడుతూ మొదటి సొరంగం పూర్తి అయిందని రెండవ సొరంగం 7 మీటర్లు అసంపూర్తిగా చేశారని ఇంకా 2 మీటర్లు పని అసలు ప్రారంభమే కాలేదన్నారు. ఇలా చేసుకుంటూ పోతే మరో 8 సం కూడా ప్రాజెక్టు పూర్తి కాదన్నారు. ఈ సమావేశంలో కనిగిరి, వెలిగాండ్ల, హనుమంతునిపాడు, పి.సి.పల్లి, కుందూరు వెంకటేశ్వర్లు, వి.నాగిరెడ్డి, యం.తిరుపతిరెడ్డి, జి.శ్రీనివాసులు, ముతే బ్రహ్మారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# వాటర్ ప్లాంట్‌ను ప్రారంభించిన టిడిపి అధ్యక్షులు డాక్టర్ వెంగయ్య



సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: మండల కేంద్రమైన సి.ఎస్.పురంలోని వి.ఆర్.నగర్ నందు నూతనంగా ఏర్పాటు చేసిన మంచినీటి శుద్ధిజల వాటర్ ప్లాంట్ ను మండల టిడిపి అధ్యక్షుడు డాక్టర్ బొమ్మనబోయిన వెంకటేశ్వర్లు(వెంగయ్య), నాయకులు శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రజలకు శుద్ధిచేసిన మంచినీరు నాణ్యతగా పరిశుభ్రంగా ఉండేలా తక్కువధరకు అందించాలని అదేవిధంగా మంచినీటిని అందించి ప్రజల మన్ననలు పొంది అభివృద్ధి చెందాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షుడు డాక్టర్ బి.వెంగయ్య, యారవ శ్రీనివాసులు, పంచాయతీ సర్పంచ్ శ్రీరాంపద్మావతి, నాయకులు యన్.సి.మాలకొండయ్య, బండారు వెంకటస్వామి, బత్తుల వెంకట్రాద్రి, జగన్నాధం లక్ష్మీదేవి, ఏ.రామకృష్ణంరాజు, కె.వెంకటకొండయ్య, బండారు వెంకటరామయ్య, బత్తుల రమణయ్య, బత్తుల శ్రీను, నిర్వాహకులు బండారు శ్రీనివా సులు, పలువురు స్థానిక నాయకులు, స్థానికులు పాల్గొన్నారు.

# చెల్లని చెక్కు కేసులో పది లక్షలు పరిహారం

కనిగిరి, మేజర్‌న్యూస్: చెల్లని చెక్కు కేసులో ఒకరికి రూ.10 లక్షలు పరిహారంతోపాటు ఒక ఏడాది జైలు శిక్ష విధిస్తూ కనిగిరి జ్యుడిషియల్ మేజిస్ట్రేట్ ఫస్ట్ క్లాస్ న్యాయమూర్తి కె.భరత్ చంద్ర తీర్పు వెల్లడించారు. వెలిగండ్ల మండలం గుడిపాటిపల్లి గ్రామానికి చెందిన ప్రభుత్వ ఉపాధ్యాయులు పులుకూరి శ్యామ్యూల్ విజయనందం కనిగిరికి చెందిన మూలె శ్రీను వద్ద 6 లక్షల రూపాయలు అప్పుగా తీసుకొని దానికి సంభందించి వడ్డీతో కలిపి రూ.10 లక్షలకు చెక్కు ఇవ్వడం జరిగింది. మూలె శ్రీను చెక్కును బ్యాంకులో వేయగా చెక్కు బౌన్స్ అవడం జరిగింది. కేసు నాలుగు సంవత్సరాలు విచారణ జరిగి శుక్రవారం కనిగిరి జ్యుడిషియల్ మెజిస్ట్రేట్ ఫస్ట్ క్లాస్ న్యాయమూర్తి కె. భరత్ చంద్ర నిందితునికి రూ.10 లక్షలు పరిహారం, ఒక సంవత్సరం జైలు శిక్ష విధిస్తూ తీర్పునిచ్చారు. అనంతరం నిందుతుడిని జైలుకు తరలించడం జరిగింది.

# వైసిపి బాపట్ల మండల అధ్యక్షుడిని మార్చిన కోన

బాపట్ల, మేజర్‌న్యూస్: బాపట్ల నియోజకవర్గం వైసిపి సమన్వయకర్త, మాజీ డిప్యూటీ స్పీకర్ కోన రఘుపతి సారధ్యంలో బాపట్ల మండల పార్టీ అధ్యక్షుడు మార్పు. పూర్వపు బాపట్ల మండల అధ్యక్షుడు కోకి రాఘవరెడ్డి స్థానంలో మరుప్రోలు కొండలు రెడ్డి ని నియమించారు. కర్లపాలెం మండలం యల్లావుల ఏడుకొండలు, బాపట్ల పట్టణ అధ్యక్షుడు కాగిత సుధీర్ బాబు, పిట్లలవాని పాలెం మండల అధ్యక్షుడు ఉయ్యూరు లీల శ్రీనివాస్ రెడ్డిని కొనసాగిస్తున్నారు.

## మంత్రికి శుభాకాంక్షలు తెలిపిన సయ్యద్ నిజాం



పిట్టలవానిపాలెం, మేజర్‌న్యూస్: రేపల్లె శాసన సభ్యులు, రెవెన్యూశాఖ మంత్రి అనగాని సత్య ప్రసాద్ జన్మదినోత్సవ వేడుకలు రేపల్లె పార్టీ ఆఫీస్ లో ఏర్పాటు చేసిన జన్మదిన వేడుకల్లో పాల్గొని ఆయనకు శుభాకాంక్షలు తెలిపిన టీడీపీ నాయకులు నిజాం

## మంత్రికి శుభాకాంక్షలు తెలిపిన బాపట్ల ఎమ్మెల్యే



బాపట్ల, మేజర్‌న్యూస్: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రెవెన్యూ,రిజిస్ట్రేషన్, స్టాంప్స్ శాఖ మంత్రి, రేపల్లె నియోజకవర్గ శాసనసభ్యులు అనగాని సత్యప్రసాద్ ను వారి క్యాంపు కార్యాలయంలో కలిసి పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలియజేసిన బాపట్ల నియోజకవర్గ శాసనసభ్యులు వేగేశన నరేంద్ర వర్మ రాజు.

## శుభాకాంక్షలు తెలిపిన చౌటూరి, తిరువీధుల



బాపట్ల, మేజర్‌న్యూస్: రేపల్లె లో రెవెన్యూ మంత్రి స్వగృహం లో అనగాని సత్య ప్రసాద్ ను మర్యాద పూర్వకంగా కలసి, ఆయన జన్మదిన సందర్భంగా శాలువా, పుష్ప, గుచ్ఛముతో సన్మానిచ్చి, జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన, పూర్వపు డిఐజి చౌటూరి వెంకటేశ్వర్లు, యానాది హక్కుల పోరాట సమితి అధ్యక్షులు, టీడీపీ రాష్ట్ర నాయకులు న్యాయవాది తిరువీధుల శంకర్ ప్రసాద్.

## వైఎస్సార్ పార్టీ మండల అధ్యక్షుల నియామకం



రేపల్లే, మేజర్‌న్యూస్: వైయస్సార్ పార్టీ నియోజకవర్గంలోని నిజాంపట్నం మండలం అధ్యక్షులుగా యార్లగడ్డ వెంకట రాంబాబు, రేపల్లె మండల అధ్యక్షులుగా ఎంపిటిసి మేడికొండ అనిల్, పట్టణ అధ్యక్షులుగా కారేటి శేషగిరిరావు, నగరం మండల అధ్యక్షులుగా సర్పంచ్ ఇంకొల్లు రామకృష్ణ ను వైఎస్ఆర్ పార్టీ అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఎంపిక చేశారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షులు మాట్లాడుతూ తమపై నమ్మకం ఉంచి అధ్యక్షులుగా నియమించినందుకు రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి బాపట్ల బాపట్ల జిల్లా వైయస్సార్ పార్టీ అధ్యక్షులు మాజీ మంత్రి మెరుగు నాగార్జునకు నియోజకవర్గ ఇన్చార్జ్ డాక్టర్ ఈపూరు గణేష్ కు కృతజ్ఞతలు తెలిపారు.

## శ్రీ లక్ష్మి పద్మావతి సమేత వేంకటేశ్వరస్వామి ఆలయంలో ఏకాదశి ఉత్సవాలు



పొదిలి, మేజర్‌న్యూస్: పట్టణంలోని శ్రీలక్ష్మి పద్మావతి సమేత వెంకటేశ్వరస్వామి దేవస్థానంలో శుక్రవారం వైకుంఠ ఏకాదశి ఉత్సవాలు భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. తెల్లవారుజాము నుంచే స్వామివారిని దర్శించుకునేందుకు భక్తులు ఆలయం వద్ద బారులు తీరారు.రాష్ట్ర టిఎన్ ఎస్ ఎఫ్ నాయకులు అనిల్ (పండు)సురేఖ దంపతులు వెంకటేశ్వర స్వామిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులకు వైకుంఠ ఏకాదశి శుభాకాంక్షలు తెలిపారు. ఏకాదశి రోజున ఉత్తర ద్వారా దర్శనం వల్ల అనేక శుభాలు కలుగుతాయని భక్తుల విశ్వసం. దేవస్థాన కమిటీ భక్తుల రద్దకి అనుకులంగా ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. ఏకాదశి సందర్బంగా భక్తులు ఉపవాసం ఉండి స్వామివారి ఉత్తర ద్వారా దర్శనం చేసుకొవడం ఆనావాయితి. ఆలయ ప్రాంగణం గొవింద నామస్మరణతో మారుమ్రెగింది. పొదిలి చుట్టు ప్రక్కల ప్రాంతాల ప్రజలు అధిక సంఖ్యలో స్వామి వారిదర్శనానికి క్యూకట్టారు. అనంతరం తీర్థ ప్రసాదం పంపిణీ చేశారు.

## భక్తిశ్రద్ధలతో శ్రీ లక్ష్మిపద్మావతి సమేత వేంకటేశ్వరస్వామి నగరోత్సవం



పొదిలి, మేజర్‌న్యూస్: వైకుంఠ ఏకాదశి సందర్భంగా శుక్రవారం శ్రీలక్ష్మి పద్మావతి సమేత వెంకటేశ్వరస్వామి నగరోత్సవం అత్యంత భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. తెల్లవారుజాము నుంచే స్వామివారిని దర్శించుకునేందుకు భక్తులు ఆలయం వద్ద బారులు తీరారు. రాష్ట్ర టిఎన్ఎస్ఎఫ్ ప్రధాన కార్యదర్శి వరికుంట్ల అనిల్ సురేఖ దంపతులు వెంకటేశ్వరస్వామిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉత్తర ద్వారా భక్తులు స్వామివారిని దర్శించుకున్నారు. దేవస్థాన కమిటీ భక్తుల రద్దకి అనుకులంగా ప్రత్యేక ఏర్పాట్లు చేశారు.స్వామివారిని దర్శించుకోవడానికి వచ్చిన భక్తులతో ఆలయ ప్రాంగణం గొవింద నామ స్మరణతో మారుమ్రెగింది. అనంతరం భక్తులకు లక్కీ డ్రా నిర్వహించి గెలు పొందిన 11 మందికి వరికుంట్ల అనిల్, సురేఖ దంపతులు పట్టు చీరలు అందజేశారు.కార్యక్రమంలో ఆలయకమిటీసభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

## పథకాలు సద్వినియోగం చేసుకోవడం అభినందనీయం

### పువ్వాడి, యారవ, బొల్లా, అడుసుమల్లికి ఘన సన్మానం

పామూరు, మేజర్‌న్యూస్: టిడిపి కూటమి ప్రభుత్వం గ్రామీణ ప్రాంత ప్రజలకు అందిస్తున్న సంక్షేమ అభివృద్ధి పథకాలను వినియోగించుకొని తద్వారా మెరుగైన పురోగతిని సాధించడం అభినందనీయం అని తెలుగుదేశం పార్టీ పామూరు మండల అధ్యక్షులు పువ్వాడి వెంకటేశ్వర్లు, లక్ష్మీ నరసాపురం ఎంపీటీసీ సభ్యులు బొల్లా నరసింహారావు, టిడిపి యువ నాయకులు యారవ శ్రీనివాసులు, విభిన్న ప్రతిభావంతుల రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అడుసుమల్లి ప్రభాకర్ చౌదరి అన్నారు. శుక్రవారం పామూరు మండలంలోని వగ్గంపల్లి గ్రామంలో నూతనంగా నిర్మించిన గోకులం షెడ్ ప్రారంభోత్సవ కార్యక్రమం అనంతరం జరిగిన కార్యక్రమంలో లబ్ధిదారుడు ఉప్పుగండ్ల రమేష్ వారిని శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో కనిగిరి ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి ఎన్నో కార్యక్రమాలు నియోజకవర్గంలో చేపట్టడం జరిగిందన్నారు. అందులో భాగంగానే మండలంలో ప్ర ప్రథమంగా ఏర్పాటు చేసిన గోకులం షెడ్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొనడం ఎంతో అదృష్టంగా భావిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ దేవనబోయిన సుబ్బయ్య, గొడుగులూరి కిరణ్, రావి నాగార్జున చౌదరి, ఉప్పుగండ్ల తిరుపాలు, దేవరపు మాల్యాద్రి చౌదరి, డేగ నాగరాజు, బైరెడ్డి నాగిరెడ్డి, చల్లా కిషోర్ తదితరులు పాల్గొన్నారు.



# గోకులం షెడ్డును ప్రారంభించిన గొట్టిపాటి లక్ష్మి

కురిచేడు, మేజర్‌న్యూస్: మండలంలోని బోధనంపాడు గ్రామంలో శనివారం జాతీయ ఉపాధి హామీ పథకం కింద పశుపోషకులకు మంజూరైన గోకులం షెడ్లులు దరిశి తెలుగుదేశం కూటమి పార్టీ ఇన్చార్జి గొట్టిపాటి లక్ష్మి ప్రారంభించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ గత ప్రభుత్వం పసుపోషకులకు గురించి ఇలాంటి సౌకర్యవంతమైన పశువులకు వసతులు కలిగిన గోకులాలు కల్పించకుండా మిన్న కుండిపోయారు మరి కూటమి ప్రభుత్వంలో మండలానికి 23 గోకులాలు మంజూరు గాక ఇంకా 12 అవసరం అయితే వెంటనే అదనంగా మంజూరు చేయించిన ఘనత ఆమెది. మండలంలో ఆవులు గేదెలు మూగజీవాలు ఎక్కువగా 200 గోకులాల మంజూరు కొరకు వచ్చే సీజన్లో ఎస్టిమేట్ వేయించే యోచనలో ఉన్నట్లు తెలిపింది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మూగజీవాలు రోగాల బారిన పడకుండా 90 శాతం సబ్సిడీ ద్వారా 10 శాతం పశుపోషకులు వాటాతో పశువుల షెడ్లు నిర్మాణం చేపట్టడం జరిగిందని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగానే శుక్రవారం భోజనం పాడు గ్రామంలో పశువుల షెడ్ను ప్రారంభించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఆమె వెంట దర్శి నియోజకవర్గ తెదేపా నాయకులు, బిజెపి నాయకులు, జనసేన నాయకులు



మండల ప్రజలు తో పాటుగా దర్శి నియోజకవర్గ నాయకులు కడియాల లలిత సాగర్, కాట్రాజు నాగరాజు, మొగల్ మస్తాన్వలి, గడ్డం బాలయ్య, గంధం గురునాథం, కాళ్ళ వెంకటేశ్వర్లు, ఆ గ్రామ తెదేపా నాయకులు మండల తెదేపా నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ఈ స్థలం విశ్వబ్రాహ్మణుల ఆరామ క్షేత్రం

### ఈ స్థలానికి అయ్యప్పలకు ఎలాంటి సంబంధం లేదు

### రాష్ట్ర విశ్వబ్రాహ్మణ సంఘం ఉపాధ్యక్షులు సామంతపూడి నాగేశ్వరరావు ఆగ్రహం



పొదిలి, మేజర్‌న్యూస్: ఈ స్థలంలో అనాదిగా విశ్వ బ్రాహ్మణుల ఆరామక్షేత్రం ఉందని రాష్ట్ర విశ్వబ్రాహ్మణ సంఘం ఉపాధ్యక్షులు సామంతపూడి నాగేశ్వరరావు అన్నారు. శుక్రవారం ఆయన విలేఖరుల సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడుతూ కొంతమంది తహసిల్దార్ ను కలిసి ఆరామక్షేత్ర స్థలం అయ్యప్ప స్వాములకు భోజనశాల స్థలమని చెప్పడం హాస్యాస్పదంగా ఉందన్నారు. శివాలయం, అయ్యప్పస్వామి దేవాలయం ఎదురుగా ఉన్నంత మాత్రాన అయ్యప్పల భోజనశాల స్థలమని చెప్పడం విడ్డూరంగా ఉందన్నారు. తమకు అయ్యప్ప స్వామి అంటే భక్తి ఉందని తాముకూడా మాలపేసుకుంటామని చెప్పారు. కొంత మంది స్వార్థపరులు ఆరామక్షేత్రం స్థలాన్ని ఆక్రమించుకొనేందుకు ప్రయత్నిస్తున్నారని, తాను బ్రతికి ఉన్నంత కాలం ఆ స్థలాన్ని వేరేవారి చేతుల్లోకి పోనివ్వనన్నారు. అయ్యప్ప భక్తుల స్వామి అంటే భక్తి ఉందని తాముకూడా మాల వెసుకుంటామని చెప్పారు. కొంత మంది స్వార్థ పరులు ఆరామక్షేత్రం స్థలాన్ని ఆక్రమించుకొనేందుకు ప్రయత్నిస్తున్నారని, తాను బ్రతికి ఉన్నంత కాలం ఆ స్థలాన్ని వేరేవారి చేతుల్లోకి పోనివ్వనన్నారు. అయ్యప్ప భక్తుల భోజనశాలకు వేరే స్థలం చూసుకోవాలని హితవు పలికారు. సమావేశంలో విశ్వబ్రాహ్మణ సంఘం నాయకులు కె సుబ్బారావు, జి కళ్యాన్, సిహెచ్ బ్రహ్మం, ఎస్.నాగేశ్వరరావు, జి.నారాయణ,డి నాగేశ్వరరావు, ఎన్ చంద్రశేఖర్, పై గురులింగం,పై వీరనారాయణ పాల్గొన్నారు.

## చీమకుర్తిలో పారిశుధ్య కార్మికుల ర్యాలీ




చీమకుర్తి, మేజరన్యూస్: మున్సిపల్ కార్మికుల గత సమ్మె ఒప్పందాలు అమలు చేయాలని మున్సిపల్ వర్కర్స్ యూనియన్ (సి. ఐ. టీ. యు)ఆధ్వర్యంలో చీమకుర్తి అంబేద్కర్ కాలనీ నుండి మున్సిపల్ కార్యాలయం వరకు ర్యాలీ జరిగింది మున్సిపల్ కార్యాలయం ముందు నిరసన జరిగింది ఈ సందర్భంగా సిఐటియు నాయకులు పూసపాటి వెంకట్రావు, ఆంజనేయులు మాట్లాడుతూ గతసమ్మె కాలం ఒప్పందాలు జీవోలు అమలు చేయాలని, దహన సంస్కారాలకు 20వేల రూపాయలు ఇవ్వాలని, ఎక్స్రేషియా రిటైర్మెంట్ 62సంవత్సరాల పెంచాలని, ఇంజనీరింగ్, కోవిడ్, ఎన్ఎంఆర్ వర్కర్స్ కు జీవో నెంబర్ 36 ప్రకారము వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వర్కర్స్ యూనియన్ కార్యదర్శి పద్మ. పి.కోటేశ్వరావు, ఏలేషా ఆంద్రి, రామాంజనేయులు, పిచ్చయ్య, ఏడుకొండలు, చెన్నమ్మ కార్మికులు పాల్గొన్నారు

## భక్తిశ్రద్ధలతో ముక్కోటి ఏకాదశి

టంగుటూరు, మేజర్‌న్యూస్: మండలంలో శుక్రవారం జరిగిన ముక్కోటి పర్వదిన వేడుకలను మండల ప్రజలు భక్తిశ్రద్ధలతో ఘనంగా జరుపుకున్నారు. ముక్కోటి పర్వదినం శ్రీ విష్ణువును ఉత్తర ద్వారమున దర్శనం చేసుకుంటే భక్తులకు అష్టఐశ్వర్యాలు సిద్ధిస్తాయని ప్రగాఢ విశ్వాసం. టంగుటూరు మండలంలో ముక్కోటి ఏకాదశి పర్వదిన సందర్భంగా గ్రామంలోని శ్రీష్ణువును, నాగేశ్వర స్వామిని, సీతా చంద్రస్వామిని, లేదొటమ్మ తల్లి ఉత్సవ విగ్రహాలకు గ్రామోత్సవం ఘనంగా జరిపారు.

## విద్యార్థులు పట్ల అసభ్యంగా ప్రవర్తించిన వైస్ ప్రిన్సిపాల్‌కు రిమాండ్



మద్దిపాడు, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని వెంకటరాజుపాలెం గ్రామ సమీపంలో దొడ్డవరప్పాడు గ్రామ పరిధిలో గల బి.ఎ.అండ్. కె.ఆర్ ఫార్మసీ కాలేజీలో మూడో సంవత్సరం బి.ఫార్మసీ చేస్తున్న మహిళా విద్యార్థుల పట్ల అసభ్యంగా ప్రవర్తిస్తున్నాడని బి.ఎ. అండ్. కె.ఆర్ ఫార్మసి కళాశాల వైస్ ప్రిన్సిపాల్ స్వర్ణ రాజశేఖర్‌పై ఆ కళాశాల మహిళా విద్యార్థులు గురువారం స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయడం జరిగింది. ఈ క్రమంలో ఒంగోలు రూరల్ సీఐ ఎన్.శ్రీకాంత్ బాబు స్థానిక ఎస్సై బి.శివరామయ్య శుక్రవారం కళాశాలకు వెళ్లి వైస్ ప్రిన్సిపాల్ స్వర్ణ రాజశేఖర్ ప్రవర్తనపై, మహిళా విద్యార్థుల పట్ల ప్రవర్తిస్తున్న తీరుపై విచారణ చేశారు. విచారణలో వైస్ ప్రిన్సిపల్ ప్రవర్తన సక్రమంగా లేనందువలన కేసు నమోదు చేసి ఒంగోలు కోర్టుకు హాజరపరిచారు. స్పెషల్ మొబైల్ కోర్టు న్యాయమూర్తి 14 రోజులు పాటు రిమాండ్‌కు పంపించినట్లు స్థానిక ఎస్సై బి.శివరామయ్య ఓ ప్రకటనలో తెలిపారు.

## ఘనంగా 46వ ఉరుసు మహోత్సవం



ఒంగోలు, మేజర్‌న్యూస్: శుక్రవారం ఒంగోలు ట్రంక్ రోడ్‌లో గల మస్తాన్ దర్గా 46వ ఉరుసు మహోత్సవం పూరిమెట్ల హజరత్ బాబా ఆధ్వర్యంలో ఒంగోలు గోపాల్ నగరం 1 లైనులో పూరిమెట్ల కృష్ణ ఇంటి వద్ద నుంచి పకీర్ల జల్సాతో నవరంగ్ మేళాలతో సాము ప్రదర్శనతో ప్రత్యేకమైన లైటింగ్‌తో ఊరేగింపుగా పూల పల్లకితో శ్రీ హజరత్ సయ్యద్ గోరే మస్తాన్ ఆవులయ్య గంధ మహోత్సవం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా ఒంగోలు నగరంలోని ప్రజలు, చుట్టుపక్కల ప్రాంత ప్రజలందరూ మస్తాన్ దర్గాకు వచ్చి భక్తిశ్రద్ధలతో చెల్లించి మస్తానా ఆశీర్వాదాలు పొందారు. ఈ సందర్భంగా అఖండ దీపారాధన విలాదే షరీఫ్, ఫకీర్ల గానా బజానాతో భక్తి శ్రద్ధలతో కార్యక్రమం జరిగింది.

## సొంత పొలాలు సందర్శించిన డిపిఎం

దర్శి, మేజర్‌న్యూస్: ముండ్లమూరు మండలంలో సిబ్బంది సాగు చేస్తున్న ఏటీఎం మోడల్ ఏ గ్రేడ్ మోడల్ పొలాలును జడ్.బి.ఎన్.ఎఫ్ డి.పి.యం సుభాషిణి తనిఖీ చేశారు సిబ్బందికి ప్రతి సోమవారం మండల స్థాయిలో ఆరోగ్యకరమైన ఆహారపు ప్రకృతి వ్యవసాయ ఉత్పత్తుల స్టాల్ ఏర్పాటు చేసి ఎక్కువ మందికి వినియోగం పెంచాలని సలహాలు, సూచనలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలోఎన్.ఎఫ్.ఎ మహేష్ రెడ్డి, డి.ఎ.ఒ సత్య, యం.టి ప్రభాకర్, యూనిట్ ఇంచార్జ్‌లు మేదరమెట్ల వేణుగోపాల్, మాలెంపాటి కోటయ్య, దొడ్డాల యోగేశ్వరమ్మ సుభాషిణి, మండల సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.